తం.నంది టైమార్కు. పా.నం. 248. రిజిస్టరు నం. 192718.
అందమునకు, ఆనందమునకు, గ్యారంటీకి.
అసలు బంగారు రేకు కవరింగ్ చేయబడిన
"నంది" ఆభరణములు
నంది గోల్డు కవరింగ్ వర్క్స్
చిలకలపూడి రోడ్డు, మచిలీపట్నం వారివి.

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1118 FOUNDER · DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 186

రిగ్గీ బిస్కెట్లు స్వీటులు
విత్‌బిస్కెట్‌కంపెనీ ప్రయివేట్ లిమిటెడ్, కలకత్తా-4.
ఏ.వి.జి. ప్రమోటింగ్ కార్పొరేషన్ విజయవాడ-2. ఫోన్ నం. 959 P.B. No. 350

శనివారం 10-10-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 పైసలు

కొలంబో ప్రతిపాదనల ప్రాతిపదికపై భారత్‌తో చర్చలకు చైనా సిద్ధమేనటు

పెకింగ్ ప్రకటన: అయితే వాటికి ఏ షరతులూ పెట్టకూడదని షరతు

సరిహద్దు వివాదంపై కొలంబో రాజ్యాల నిష్పాక్షిక మధ్యవర్తిత్వం తమకు సమ్మతమేననివివరణ

హాంకాంగ్, అక్టోబరు 9:

కొలంబో ప్రతిపాదనలు ప్రాతిపదికగా భారతదేశంతో సరిహద్దు తగాదాపై సంప్రతింపులు, ఎక్కడ ఎప్పుడైనా, ప్రారంభించటానికి తాను సిద్ధమని చైనా నేడు ప్రకటించింది.

ఈ రెండు దేశాలమధ్య ముఖాముఖి సంప్రతింపులకై కొలంబో దేశాలు నిష్పాక్షిక మధ్యవర్తులుగాచేసే ఏ ప్రయత్నాలనైనా చైనా ఎప్పుడూ హర్షిస్తుందనికూడా ఈ ప్రకటనలో వుంది. అయితే ఈ సంప్రతింపులకు 'ముందు షరతులు' ఏమీ వుండరాదని చైనా షరతు పెట్టింది.

చైనా నేడు అధికారికంగా చేసిన ప్రకటనలో ఇంకా ఇట్లా వున్నది: చైనా భారతదేశాల మధ్య ముఖాముఖి సంప్రతింపులకు ఆధారంగా కొలంబో ప్రతిపాదనలను అంగీకరించినట్లు చైనా ఆదిలోనే చెప్పివున్నది. మధ్యవర్తులుగా వ్యవహరించే కొలంబోదేశాలు ఈ తగాదాలో కలుగచేసుకోకుండా వుండాలి. అవి లక్ష్యసాధనకై కొత్తగా ఎటువంటి సమాలోచనలు జరిపినా చైనాకు అభ్యంతరంలేదు.

(భారత విదేశ వ్యవహారాలశాఖ న్యూఢిల్లీలో చైనా రాయబారి కార్యాలయానికి అందజేసిన ఒకలేఖలో, కొలంబో ప్రతిపాదనలు అధారంగా ఉభయదేశాలూ సంప్రతింపులకు దిగాలని కోరివున్నది.)

చైనా ప్రభుత్వ ప్రకటనను వ వచైనా వార్తాసంస్థ ప్రసారం చేసింది. భారత వార్తాకులు కైరోలో జరుగుతున్న విబంధదేశాల మహాసభను అవకాశంగా తీసుకొని 'చైనా వ్యతిరేక ఘోష' పెడుతున్నారని అది విచారకరమని చైనా ప్రభుత్వం అన్నది.

చైనాయుద్ధాన్ని విరమించటం, సేనలను ఉపసంహరించటం కొలంబో ప్రతిపాదనలు మించినవే వనికూడా పేర్కొన్నది.

ఉభయదేశాలమధ్య సంప్రతింపులు ఇంతవరకూ పొసగలేదంటే బాధ్యత పూర్తిగా భారతదేశానిదే వనికూడా అన్నది. చైనా దురాక్రమణ ఫలితాన్ని అనుభవించ కోరుతున్నదని భారత విదేశాంగమంత్రి చేసిన ఆరోపణలను ఖండించింది. నిజానికి భారతదేశమే మెక్‌మహన్‌రేఖ అనబడేదానికి దక్షిణాన గల 90 వేల చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని అక్రమంగా ఆక్రమించుకొని వున్నదనీ, భారతప్రాంతంలో ఒక్క అంగుళాన్నికూడా చైనా ఎన్నడూ ఆక్రమించలేదనీ గూడ చైనా ఈ ప్రకటలో పేర్కొన్నది.

చివరకు చైనా ఈ విధంగా ఉద్ఘాటించింది. ఏది ఏమయినా, చైనా ఎటువంటి అంతర్జాతీయ తిడికీ లొంగదు. కొలంబో ప్రతిపాదనలు 'మొత్తంగా' అంగీకరించవలసిన 'ఫీడ్బ' నంటివని చైనా అంగీకరించదు.

శాస్త్రి విడిదిలో స్వంతవంట

కైరో, అక్టోబరు 8

విబంధ రాజ్యాల మహాసభలో పాల్గొనేందుకు వచ్చిన అధినేతల గౌరవార్థం అధ్యక్షుడు శ్రీ నాసర్ ఈవారం ప్రారంభంలో ఇచ్చిన బ్రహ్మాండమైన విందులో శాఖాహారం భుజించినవారు ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఒక్కరే.

మిగతా ప్రముఖులందరూ తమకు ఇష్టమైన మాంసం వంటకాలు భుజించగా, శ్రీ శాస్త్రి ఒకప్లేటు "బిందీ", దోసకాయ ముక్కలు మాత్రమే పుచ్చుకున్నారు.

భారత ప్రధాని ఇక్కడ తమకు కావలసిన శాఖాహారం వండించుకొనేందుకు తగువీర్పాట్లు చేసుకున్నారు.

షోంబేకు విముక్తి

కైరో, అక్టోబరు 9: కాంగో ప్రధాన మంత్రి శ్రీ మోయిస్ షోంబేకు స్వేచ్ఛలభించింది. కాంగో దౌత్యోద్యోగి శ్రీ రెనేబవస్సాయీ విషయాన్ని రాత్రి యిక్కడ తెలియజేశారు. శ్రీ షోంబే యిప్పుడు తనకు యిష్టమైనచోటుకు యథేచ్ఛగా వెళ్ళవచ్చు.

విబంధరాజ్యాల అధినేతలమహాసభలో పాల్గొంటూన్నం శ్రీ షోంబే మంగళవారంనాడు బుక్కడికి వచ్చినప్పటినుంచి యిప్పటివరకు ఎల్‌డిరోబా భవనంలో దాదాపు బందీగా నిర్బంధింపబడ్డారు.

ఈజిప్షియన్ల విడుదల

లియోపోల్డ్‌విల్లే, అక్టో 9: కాంగోలో అరెస్టయిన యిక్కడి ఈజిప్ట్, ఆల్జీరియా దౌత్యకార్యాలయాల 'దిగ్బంధాన్ని' తుదముట్టించినమీదట 25 గురు ఈజిప్షియన్లు అయిదుగురు ఆల్జీరియన్లు బ్రజావిల్లికి బయలుదేరి వెళ్లారు.

కాంగో ప్రధాని శ్రీ షోంబే విడుదలకు, యీ ముట్టడిని తుదముట్టించటాన్ని ఒక షరతుగా అధ్యక్షుడు పేర్కొన్నట్లు తెలుస్తున్నది.

అధికోత్పత్తికి మేలి రకం పరికరాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 9: దేశంలో వ్యవసాయరంగంలో అధికోత్పత్తినిసాగించే నిమిత్తం రైతాంగానికి మేలి రకపు వ్యవసాయపు పరికరాలను వచ్చే ప్రణాళికాకాలంలో సమకూర్చడానికి ఆలోచనలు జరుగుతున్నాయి.

ఈ రకం మేలికరపు పరికరాలను దేశంలోని రైతాంగంలో కనీసం 20 శాతం మందికన్నా సమకూర్చాలని కేంద్ర ఆహార వ్యవసాయశాఖవారు సంకల్పిస్తున్నారు.

ఇంతవరకు మూడు ప్రణాళికలలోను మేలి రకం పరికరాలను వినియోగించడానికి సంబంధించిన కార్యక్రమం పూర్తిగా మందంగా నడిచింది. లగినంత ఇనుము, ఉక్కు లభ్యం కాకపోవడమే ఈ మందగింపుకి ప్రధాన కారణం అంటున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, కేంద్ర ఉక్కుగనులమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఇటీవల మాచర్ల వెళ్లి వరదబాధితులను పరామర్శించినప్పటి చిత్రం.

తెలుగును అధికారభాషగా చేయడంలో అనవసర జాప్యం

ముఖ్యమంత్రి నిరసన: "కీబోర్డు" గురించి త్వరలో నిర్ణయం; అనువాదకసంఘ ప్రథమ సమావేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 8: తెలుగును అధికారభాషగా చేయడంలో జరుగుతున్న "అనవసర జాప్యం" పట్ల ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు తమ నిరసన వెల్లడించారు.

"స్వాతంత్ర్యం సిద్ధించి 16 ఏండ్లు, ఆంధ్రప్రదేశ్ అవతరించి ఏడేండ్లు, గడిచినా ఇంకా మనం తెలుగును అధికారభాషగా చేసే కృషిలో ప్రాథమిక దశలోనే వుండడం విచారకరం" అని సూచించారు. క్రొత్తగా ఏర్పాటయిన "అనువాదక సంఘం" ప్రథమ సమావేశం సెక్రటేరియటులోని కమిటీహాలులో జరిగింది. శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహిస్తూ ఇలా అన్నారు:

"తెలుగును అధికారభాషగా చేయాలంటే ముందు దానికి అనుగుణంగా జరుగవలసిన పని బోలెడున్నది. అధికార అవసరాలకు పనికివచ్చే పదజాలం సృష్టించాలి, వందలు వేలసంఖ్యలో తెలుగు టైపిస్టులను, స్టెనో టైపిస్టులను తయారుచేయాలి. కనీ అనవసర జాప్యం జరుగుతున్నమాట నిజమే. ఇందుకు ప్రభుత్వం బాధ్యత వహించక తప్పదు. కనుక ఇకనైనా ఆలస్యంలేకుండా త్వరలో పని పూర్తి చేసుకోవాలి."

"తెలుగు టైపురైటరుకు కీబోర్డు ప్రమాణీకరించాలని నిశ్చయించాక మూడు మంత్రివర్గాలు మారాయి. ఇప్పటికి ఈ పని పూర్తవుతున్నది. శాసనసభ నవంబరు సమావేశం ప్రారంభమయ్యే నాటికి తుదిరూపం ఇవ్వబడిన కీబోర్డు వారి ఎదుట వుంచబడగలదని ఆశిస్తున్నాను. మొదట్లో కనీసం 10 వేల తెలుగు టైపురైటర్లు సిద్ధంచేస్తే తెలుగును అధికారభాష చేసే ప్రయత్నం ఆచరణలో ఫలించవచ్చు. ఇకనయినా అవసరమయిన చర్యలు అన్నీ తీసుకుని ప్రాథమికమయిన పనులు లాంఛనాలు ముగించాలని అవసరం నివారించాలని కోరుతున్నాను."

"శాసనాలు, విబంధనలు, సూత్రాలు, అనువదించడంలో అవసరం జరగడం అసంతృప్తిని కలిగిస్తున్నది. మామూలు వాడకంలోవున్న శాసనాలను ముందు అనువదించాలి."

అంటకుముందు న్యాయశాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు స్వాగతమిస్తూ తెలుగును అధికారభాష చేయడంలో ప్రభుత్వం ఇంతవరకు తీసుకున్న చర్యలను వివరించి ఇలా చెప్పారు: మాబీసభాపతికీ, శ్రీ. అధ్యక్షులకాలేశ్వరరావు అధ్యక్షులుగా ఏర్పాటయిన సంఘం శాసన, న్యాయ, పరిపాలనాసంబంధమయిన పదజాలాన్ని తయారుచేసింది. ప్రభుత్వం చేసిమాటా ఆంధ్ర ముద్రాశాసనిని గుర్తించింది. రెమింగ్టన్‌ర్యాండ్ సంస్థవారు యారు చేసిన సమూనా టైపురైటరు, కీబోర్డు గవర్నరు 26 న మాకు అందినది. ఇప్పుడు దాని సానుకూల్యం పరీక్షించబడుతున్నది. జిపెంబరు మొదటివారంలో కీబోర్డు గురించి తుది నిర్ణయం జరుగుతుంది. శాసనసభ విశేషరిడ్డారు రూపొందించిన తెలుగు 'సంక్షిప్తలేఖిని' మామ్యువల్' సాంకేతిక విద్యావిషయాల డైరెక్టరుద్వారా అందింది. దీనికి ఒక కీకూడా తయారయింది. ఇని ఇప్పుడు ముద్రణలో వున్నవి. డిసెంబరు ఆఖరునాటికి ముద్రణ పూర్తవుతుంది. మామ్యువల్‌కు 'కీ'ని ముద్రించడం తరువాత చూస్తాం. మామూలు వాడకంలోవుండే లేఖలు, పత్రాలు, మెమోలు, తాలూకు ముసాయిదాలు తెలుగులోకి అనువదించబడినవి. ఇంగ్లీషు-తెలుగులలో ఒక చిన్న పుస్తకం ముద్రించబడుతున్నది. దీనిని తెలుగును ప్రవేశపెట్టిన అన్ని కార్యాలయాలకు పంపిస్తాము."''న్యాయ,శాసన,పరిపాలనాసంబంధమయిన పదజాలంగల పుస్తకంలో 900 పుటలుపైనే వున్నందున, తరచు వాడవలసి వచ్చే మాటలతో ఒక 60 పుటల పుస్తకాన్ని అచ్చువేశాం. వీటినికూడా ఆయా కార్యాలయాలకు పంపిస్తాం."

"రాష్ట్రంలో 366 రాష్ట్ర శాసనాలు అమలులో వున్నాయి. వీటిలో 46 అనువదించబడినవి. ఈశాసనాలేగాక ఇంకామామ్యువల్స్, విబంధనలు మున్నగునవి చాలా అనువదించాల్సి వున్నది. ఇది చాలా పెద్దపని. ఇది జరిగేలేక్కడం సిద్ధించగలదు. 148 శాసనాలు, కోడ్స్, మామ్యువల్సు వగైరాలను అనువదించడానికి 1963 డిశంబరులో ఒకపథకం రూపొందించబడింది. ఈ పథకాన్నిఅనుసరించి ఈ క్రింది ఆరుశాసనాలు అనువదించబడినవి.

1957 మైకాచట్టం, 1955 పరిశ్రమలకు సహాయంచట్టం (ఆంధ్ర ప్రాంతం), 1955 అభివృద్ధిపన్నుచట్టం, భవనాల కంట్రోలు (కౌలు-అద్దె-వెళ్లగొట్టుట) నిబంధనలు, స్థిరాస్తుల స్వాధీనపు నిబంధనలు.

"వేతనాల చెల్లింపుచట్టం, దాని నిబంధనలు ప్రభుత్వ అనువాదకుడు అనువదిస్తున్నారు, జిల్లాఆఫీసు మాన్యువల్‌ను ఇదివరకే ఒకరిపైట్టిన డిప్యూటీలెక్చరు శ్రీ జి. భీమశంకరం అనువదించివున్నారు. దానిని ప్రభుత్వ అనువాదకులు పరిశీలించారు. ఈవిషయంమీదుంచుతాము."

"న్యాయశాఖలో ఒక అనువాద విభాగాన్ని నెలకొల్పాం. భాషలో ఒకే పద్ధతి అనుసరించేట్లుచూసే నిమిత్తం అధికారసంఘంవలెనే ఇది పనిచేస్తుంది. దీనిక్రిందనే అనువాదసంఘం పరిశీలిస్తుంది. తుది నిర్ణయాలుచేస్తుంది."

"ఈ అనువాదసంఘం అధ్యక్షులు న్యాయశాఖామంత్రి ఇందులో అధికార అనధికారులున్నారు. వీరుగాక శాసనసభ్యులు ఒకరిద్దరిని త్వరలో చేర్చుకోదలచాము."

"ఒక స్థాయిలోను, అంతకు లోపున తెలుగులోనే ఉత్తరప్రత్యుత్తరాలు సాగించవని ఇదివరకే కొన్నిశాఖలకు ఆదేశాలివ్వడం జరిగింది. ఇవి నిధిగా అమలుజరిగేట్లు చూస్తాం."

"ఈ సంఘం అనధికారులలో శ్రీ జి. సి. వి. సుబ్బారావు (న్యాయకళాశాల ప్రిన్సిపాలు), శ్రీ డి. వి. శివరావు (అడ్వకేటు-విజయవాడ, శ్రీ వి. ఆర్. అవధాని (స్లీడరు-మంతెన.)"

శ్రీ కె. ఎన్. అనంతరామన్ వందన సమర్పించారు.

రామాయణానికి రష్యను కితాబు

కలకత్తా, అక్టోబరు 9:

రామచరితమానస్ మొదలైన భారతీయ పురాణరచయితల గ్రంథాలు అభ్యుదయ శీలంకల గ్రంథాలన్న విషయాన్ని ఇటీవల ఇప్పటికు వచ్చివున్న రష్యన్ పండితుడు డా. ఇ. పి. చెల్యోషెవ్ విశదం చేశారు.

రామాయణ కథానాయకుడైన శ్రీ రాముడు మంచితనానికి, ధర్మానికి గుర్తు అయినవాడని, దుష్టశక్తులకు గుర్తుఅయిన రావణునితో ఆరాముడు పోరాటం సాగించాడని ఆయన అన్నారు.

దక్షిణరాష్ట్రాలన్నింటికీ విద్యుచ్ఛక్తికి ఒకేరేటు

త్వరలో ఏర్పాటు : ఆంధ్రవాణిజ్యమండలిలో నరసింగరావు ప్రసంగం

మద్రాస్, అక్టోబర్ 9: "అన్నిరాష్ట్రాలలో విద్యుచ్ఛక్తి రేట్లను సమానస్థాయిలో వుంచదలచుకొని భారత ప్రభుత్వము వారు ఒక సంఘాన్ని కూడా ఏర్పాటు చేసివున్నారు. వారి ఏర్పాటు ఏమైనా కనీసము దక్షిణ మండలములోని రాష్ట్రాలలో విద్యుచ్ఛక్తిరేట్లను ఒకే తీరులోకి తీసుకొనిరాదలచాము. నవంబరులో జరిగే సమావేశములో దక్షిణమండల విద్యుత్ మండలి ఈ విషయంలో నిర్ణయానికి రాగలదు" అని ఆంధ్రప్రదేశ్ ఎలెక్ట్రిసిటీబోర్డు అధ్యక్షుడు శ్రీ జె. వి. నరసింగరావు చెప్పారు. శ్రీ నరసింగరావు ఈ సంవత్సరము దక్షిణ మండలం మండలి అధ్యక్షులుగాకూడా వుంటున్నారు.

శ్రీ నరసింగరావు నిన్న సాయంత్రము ఆంధ్ర వాణిజ్యమండలిలో ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి పరికరాల నిమిత్తము తాము చేయదలచిన రు 4 కోట్లు ఋణము సందర్భమున నగరములోని ప్రముఖ వ్యాపారస్తులను, పారిశ్రామికవేత్తలను కలుసుకొని ఋణసేకరణను జయప్రదము చేయవలసిందిగా కోరారు.

ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కార్యక్రమమును వివరిస్తూ శ్రీ నరసింగరావు ఇలా చెప్పారు: "ఇదే పనిమీద నిరుడుకూడా ఇక్కడికి వచ్చాను. మీఅందరి సహకారమువలన రెండురోజులు ముందుగానే ఋణమొత్తము లభించింది. ఈసారికూడా మీఅందరి సహకారము లభించగలదని ఆశిస్తున్నాను. ఋణస్వీకారము 19 న ప్రారంభమౌతుంది. వడ్డీ 5%. 12 సంవత్సరాల అవధిలో సహా మొత్తము చెల్లించబడుతుంది. రిజర్వుబ్యాంకు వారు వడ్డీరేటును పెంచినందున కొంచెము చిక్కులు ఏర్పడినాయి. అయినా దేశాభివృద్ధికి తోడ్పడే ఈ ఋణము సులభముగా లభించగలదనే ఆశిస్తున్నాను.

"విద్యుచ్ఛక్తి కొరతవల్ల ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలకు ఇబ్బంది ఏమీవుండదు. ఈ సంవత్సరము ఆంధ్రలో విద్యుచ్ఛక్తి కోతకూడా లేదు. గ్యాస్ టర్బయిన్ సెట్లవలన ఆ అవసరము లేకుండాపోయింది. ద్వితీయప్రణాళికా కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి పని ఏమీ జరుగలేదు. అంతరరాష్ట్రసమస్యలు అనేకము అడ్డమువచ్చాయి. ఇప్పుడు తృతీయప్రణాళిక అంతానికి 500 మెగావాట్లవిద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేయదలచాము. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డాక్టర్ ధర్మతేజా ముందుకువచ్చి 200 మెగావాట్ల కేంద్రమును నిర్మించి ఇస్తామన్నారు. త్వరలోనే ఇందుకుసంబంధించిన వ్యవహారము పూర్తి అవుతుంది.

నాల్గవ ప్రణాళికలో అనేక పథకాలను అమలు జరుపవలదాము. సీలేరు, శ్రీశైలం లాంటి ప్రాజక్టులు ఫలించి నాల్గవ ప్రణాళిక అంతానికి మరో వెయ్యి మెగావాట్లశక్తిని చేర్చగలమని ఆశిస్తున్నాము. ఆంధ్రలో జల విద్యుత్, థర్మల్ విద్యుత్ వుత్పత్తికి అపారమైన అవకాశాలు వున్నాయి. అయితేవ పంచవర్ష ప్రణాళికాంతమునకు విద్యుచ్ఛక్తికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ స్వయం సమృద్ధమవుటయేగాక మిగులులోకూడా వుండగలదు.

ఇక విద్యుచ్ఛక్తిరేట్ల విషయంలో ప్రభుత్వము పరిశ్రమలకు ఇచ్చేసబ్సిడీ విలెక్కవేసుకుంటే ఇతర రాష్ట్రాలలో కంటే హెచ్చుగా లేవు. ఇటీవల మద్రాస్‌లో కూడా రేట్లను హెచ్చించినట్లు తెలిసింది.

అన్ని రాష్ట్రాలలో రేట్లను సమాన స్థాయిలో వుంచడానికిగాను భారత ప్రభుత్వము వారు ఆలోచిస్తున్నారు. ఒక సంఘాన్ని కూడా ఏర్పాటుచేశారు. వారి ఏర్పాటు ఏమైనా కనీసము దక్షిణ మండలంలోని రాష్ట్రాలలోని విద్యుచ్ఛక్తి రేట్లను సమాన స్థాయిలో వుండము అవసరమని నా అభిప్రాయం ఇందువలన పరిశ్రమల స్థాపనలో వివిధ రాష్ట్రాల మధ్య స్పర్థవుండదు. వివిధ రాష్ట్రాలలో అభివృద్ధి సమముగా, సమగ్రముగా జరుగుతుంది."

విద్యుచ్ఛక్తిరేట నిర్ణయానికిగాను అయిదు తరగతులు మాత్రమే వుండాలని ప్రారంభములో స్వాగతము చెప్తూ ఆంధ్ర వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీవి. బ్రహ్మయ్యగారు సూచించారు. అని ఇంటి వాడకము, పరిశ్రమలు వ్యవసాయం, హెచ్. టి., ఒప్పందముద్వారా సప్లయిలుగా వుండాలని ఆయన అన్నారు.

శ్రీ బ్రహ్మయ్య ఇంకా ఇలా అన్నారు: "ఆంధ్రప్రదేశ్ ఎలెక్ట్రిసిటీబోర్డుకు 1964 మార్చి 31 నాటికి రు 94 కోట్ల నిలువగల ఆస్తివుంది. 1959 లో బోర్డు ఏర్పడినప్పటినుండి విద్యుచ్ఛక్తి వుత్పత్తి, పంపిణీలను అభివృద్ధి చేయడానికి కృషి జరుగుతూ వచ్చినది. ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి గిరాకీ సగటు యిక్కడ మించిపోతున్నది. విద్యుచ్ఛక్తి అభివృద్ధికి బోర్డు చేస్తున్న కృషి జయప్రదము కగ్గదని ఆశిస్తున్నాను. ఈ సందర్భమున విద్యుచ్ఛక్తి వాడకముదార్లు సమస్యలు కొన్నిటిని ఉదహరించదలచాను. ఆంధ్రప్రదేశ్‌లో హోటళ్లకు, థియేటర్లకు పరిశ్రమలకు పారిశ్రామిక రేట్లు వర్తించడములేదు. ఈ పరిశ్రమల అభివృద్ధి దృష్ట్యా వీరిని పారిశ్రామిక వాడకముదార్లుగా పరిగణించి పారిశ్రామిక రేట్లను వర్తింపజేయాలి. రేట్లు నిర్ణీకరణ సులభముగా వుండాలి. రేట్లు నిర్ణయానికి ఇంటివాడకము, పరిశ్రమలు, వ్యవసాయం, హెచ్. టి. ఒప్పందము ద్వారా సప్లయి అనే అయిదు తరగతులు మాత్రమే వుండాలి. సప్లయి విలువీ వేరుకు బిలము ఒకరోజు నోటీసు ఇవ్వాలి. ఓల్టేజి తగ్గుతూ వుండకుండా రెగ్యులేటు చేయాలి. ఎలెక్ట్రో-కెమికల్‌లాంటి పరిశ్రమలకు రెక్కువేటుకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయవలసిన అవసరం నిస్తుంది."

ఆంధ్రప్రదేశ్ ఎలెక్ట్రిసిటీబోర్డు చేయదలచిన రు 4 కోట్ల ఋణము పూర్వపు యుగాలవలెనే జయప్రదం కాగలదని అందుకు ఏమీ సందేహంలేదని శ్రీ బ్రహ్మయ్య చెప్పారు. 200 మెగావాట్ల కేంద్రము స్థాపనలో డా. తేజాలో రాయబారాలు జరిపి విజయం సాధించేందుకు ప్రత్యేకముగా శ్రీ నరసింగరావును అభినందించారు.

శ్రీ జె. వి. నరసయ్యాజులు రందవ సమర్పణ చేశారు.

ప్రభుత్వోద్యోగుల వేతనపు స్కేళ్లు

వేతనసంఘం ఏర్పాటుపై ముఖ్యమంత్రి ఆలోచన

('ఆంధ్రపత్రిక ప్రతినిధి') హైదరాబాద్, అక్టోబర్ 8:

ప్రభుత్వోద్యోగుల వేతనస్కేళ్ళ విషయమై పరిశీలించటానికి ప్రభుత్వం ఒక వేతననిర్ణయ సంఘాన్ని ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నదని, ఆ విషయం తమ మనస్సులో బాగా మెదులుతున్నదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నే డిక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తెలియచేశారు.

వేతన నిర్ణయసంఘాన్ని ఎప్పుడూ ఏర్పాటు చేయాలో, దానికి అధ్యక్షుడు ఎవరు ఉండాలో తమింకా ఖచ్చితంగా నిర్ధారించుకోలేదని ఆయన తెల్పారు.

ప్రభుత్వోద్యోగులకు గత ఏప్రిల్‌లో వేతనసవరణ చేశారు. అందుకు సుమారు రు 2 కోట్లు వ్యయమైంది. వారిజీతాలను మరికొంతపెంచే సమస్య మంత్రివర్గం పరిశీలనలో ఉన్నది. అందువల్ల ఇప్పట్లో వేతననిర్ణయసంఘాన్ని నియమించటం అవసరం. కాని ఈ సంఘాన్ని ఏర్పాటుచేయటం సహేతుకం అనే అభిప్రాయంతో తాము ఏకీభవించామని, ఇప్పుడు తాము ఆలోచిస్తున్న సమస్యకు సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేయటము అనే సమస్య అని ముఖ్యమంత్రి తెల్పారు.

రాష్ట్రమంత్రివర్గం అక్టోబరు 12 న తలేదీన సమావేశమవుతుంది. ఎస్. జి. ఓ. లకు సహాయం చేసే చర్యగా ప్రభుత్వం వారికి అవసర ఆహార వస్తువులను సబ్సిడీధరకు అందచేసే సమస్యను మంత్రివర్గం ఆ రోజు పరిశీలిస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సందర్భంలో ఒక పథకం తయారుచేయబడిందని కూడా ఆయన చెప్పారు.

ఆహారధాన్యాల ఫంపిణీకి పూచీకటు ఇస్తే, సప్లయ్ వ్యవహారానికి తమ ప్రభుత్వం బాధ్యతవహిస్తుందని ఆయన తెలియచేశారు.

ప్రభుత్వోద్యోగులకు గత ఏప్రిల్‌లో జీతాలుపెంచారు. అందుకు సుమారు రు 2 కోట్లు వ్యయమైంది. వారిజీతాలను మరికొంతపెంచే సమస్య మంత్రివర్గం పరిశీలనలో ఉన్నది. అందువల్ల ఇప్పట్లో వేతననిర్ణయసంఘాన్ని నియమించటం అవసరం. కాని ఈ సంఘాన్ని ఏర్పాటుచేయటం సహేతుకం అనే అభిప్రాయంతో తాము ఏకీభవించామని, ఇప్పుడు తాము ఆలోచిస్తున్న సమస్యకు సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేయటము అనే సమస్య అని ముఖ్యమంత్రి తెల్పారు.

రాష్ట్రమంత్రివర్గం అక్టోబరు 12 న తలేదీన సమావేశమవుతుంది. ఎస్. జి. ఓ. లకు సహాయం చేసే చర్యగా ప్రభుత్వం వారికి అవసర ఆహార వస్తువులను సబ్సిడీధరకు అందచేసే సమస్యను మంత్రివర్గం ఆ రోజు పరిశీలిస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సందర్భంలో ఒక పథకం తయారుచేయబడిందని కూడా ఆయన చెప్పారు.

ఆహారధాన్యాల ఫంపిణీకి పూచీకటు ఇస్తే, సప్లయ్ వ్యవహారానికి తమ ప్రభుత్వం బాధ్యతవహిస్తుందని ఆయన తెలియచేశారు.

ఆహారసమస్యను గురించి మాట్లాడుతూ ఆయన దానిగురించి ఈ సమస్య క్లిష్టతరమవుతున్నదని, పెద్ద 'గందరగోళం' జరిగిపోతున్నదని అన్నారు. 1962-63 లో రాష్ట్రం ఇంటికన్నా రక్కువనరుకు ఉత్పత్తి చేసింది. కాని ఆ ఏడాది ఎటువంటి ఇబ్బంది లేకుండా గడిచిపోయింది. 1963-64 లో ఉత్పత్తి ఎక్కువైనప్పటికి పరిస్థితి గందరగోళంగా తయారైంది. అంటే ఇందులో ఎక్కడో లోపం ఉన్నదన్నమాట. ప్రస్తుతం హైదరాబాదు నగరానికి సంబంధించినంతవరకు అక్టోబరు నెలాఖరువరకు ప్రజలు అవసరాలు తీర్చటానికి సరిపోయే ఆహారధాన్యాల నిల్వలు గిడ్డంగులలో ఉన్నాయి. అక్టోబరు తర్వాత ఆహారధాన్యాల విషయంలో పాటించవలసిన విధానాన్ని గురించే తామిప్పుడు ఆలోచిస్తున్నామని ముఖ్యమంత్రి తెల్పారు.

సేలంజిల్లాకు ఉప్పుడు బియ్యం

సేలం, అక్టో 9: సెప్టెంబరు-అక్టోబరు నెలలో వాడకానికిగాను సేలం జిల్లాకు రేషన్యూ బోర్డు ఆంధ్రనుండి వచ్చేప్పుడు బియ్యంలో 3 వేల టన్నులను కేటాయించినట్లు జిల్లా కలెక్టరు నేడు పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

భారతి

అక్టోబరు సంచిక

రచయిత-అతని సమస్యలు—శ్రీ యుజ్నే ఐనెస్కో
కుపితోక్తి—శ్రీ హారీత శివశర్మ
విశ్వనాథవారి మూడు నవలలు—ఆర్. ఎస్. సుదర్శనం
తియ్యనిసాయంత్రాలూ వెన్నెలరాత్రులూ—శ్రీమురళీధర్
విరహిణి—శ్రీ ఇంద్రగంటి భానుమూర్తి
ప్రజలు - ప్రభుత్వం—శ్రీ జాన్ స్టూచీ
చీకటినుంచి—శ్రీ నూతలపాటి గంగాధరం
దివాకర సిద్ధాంతము—శ్రీ దివాకరుని వెంకటసుబ్బారావు
జాషువా కవిత—శ్రీ తిరుమల రామచంద్ర
నాపై నా "ఎలిజీ"—శ్రీ యస్. వి.ఏ. రామలింగేశ్వరశాస్త్రి
కీ. శే. కోలాచలం శ్రీనివాసరావు—
శ్రీ వై. సీతారామశర్మ
పొగడపూలు—శ్రీ పోరంకి దక్షిణామూర్తి
సన్నరాత్రి—శ్రీ బొలగంగాధర తిలక్
ఆర్థికాభివృద్ధికి అనుకూల ఘర్షణలు—
ప్రొఫెసర్ డబ్ల్యు. హెచ్. హాట్

వెల రు. 1-0-0.

శ్రీ భక్తవత్సలం 68వ జన్మదినోత్సవం

మద్రాస్, అక్టోబర్ 9: మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీ యం. భక్తవత్సలం 68 వ జన్మదినోత్సవము సందర్భమున వారి ఆయురారోగ్యాభికోసము ఇవాళ ఉదయం లింగిచెట్టి వీధిలోని శ్రీ మల్లికేశ్వర్ దేవాలయంలో అర్చన జరిగింది. ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం సతీసమేతముగా వచ్చి మల్లికేశ్వర, మరకదాంబలకు విశేషార్చనలు జరిపించి తీర్థప్రసాదములు స్వీకరించారు.

ముఖ్యమంత్రి రాగానే దేవాలయం దగ్గర మేనేజింగ్ ట్రస్టీ శ్రీ బి. ఎస్. వెంకట్రామన్, అర్చకస్వామి సంఘం కార్యదర్శి శ్రీ వలస టీ. శాంతుబ్రహ్మణ్యం చెట్టి పూర్ణకుంభం ఇతర ఆలయ మర్యాదలతో స్వాగతము చెప్పారు.

ఈ సందర్భమున జరిగిన సభకు శ్రీ మనాలి రామస్వామి అధ్యక్షత వహించారు. అనేకసంస్థలు, మండల కాంగ్రెసు సంఘాల తరపు ముఖ్యమంత్రి దంపతులకు పుష్పహారాలు సమర్పించబడినవి. శ్రీ యుతులు యం. సంయాండిపాడార్, కె. కుప్పుస్వామి, పి. ఎస్. కృష్ణమణి మధ్యప్రదేశ్ భారత మహిళాసంఘం కార్యదర్శి బి. వి. నర్సియమ్మాల్ శ్రీ భక్తవత్సలం దక్షతను, దైవభక్తిని ప్రశంసిస్తూ మాట్లాడారు. శ్రీ జి. ఎస్. లోవాధం వందనసమర్పణ చేశారు.

శాసనసభకు రాజీనామా

అధిష్ఠానవర్గం కోరితే ఇచ్చేందుకు కైరాన్ సంసిద్ధత

న్యూఢిల్లీ, అక్టోబర్ 8: కాంగ్రెస్ అధిష్ఠానవర్గం కాని, తామునాని ఎప్పుడుకోరితే అప్పుడు శాసనసభనుంచి రాజీనామా ఇవ్వటానికి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్ సంసిద్ధం తెలిపారని పంజాబ్ ముఖ్యమంత్రి రామ్‌కిషన్ ఇవ్వాళ ఇక్కడ తెలియచేశారు.

శ్రీ రామ్‌కిషన్ గత రాత్రి ఇక్కడికి వచ్చారు. కాంగ్రెస్ అధ్యక్షుణ్ణి, దేశీయ వ్యవహారాల మంత్రిని కలుసుకొని మాట్లాడారు.

శ్రీ కైరాన్ సంవత్సర్ల విశ్వాసం గల కాంగ్రెస్‌వాది అని కూడా ముఖ్యమంత్రి అన్నారు. శ్రీ కైరాన్‌ను చిన్నపుస్సుటం తమ వుద్దేశంకాదనీ, తమకు ఆయనపై పగ ఏమీ లేదనీ, ఆయన రాష్ట్రానికి కొన్నిసేళ్ళు చేశారనీ, ఈ నాటికీ ఆయన తమ నాయకులేనని కూడా ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ కైరాన్‌తో తాము ఉత్తరప్రత్యుత్తరాలు జరపటమేకాక, స్వయంగా సంభాషించారనీ, కాంగ్రెస్ అధ్యక్షుణ్ణి కలుసుకొన్నప్పుడు అన్నివిషయాలు వారికి తెలియజేశారనీకూడా ఆయన చెప్పారు.

దాస్ కమీషన్ విచారిక నమునరించి శ్రీ కైరాన్‌పైనా, ఇతర అనధికారులపైనా తీసుకొనవలసిన చర్య గురించి ప్రత్యేకాధికారి కృష్ణస్వామి సిఫార్సులు ఇంకా అందలేదనీ వారం పదిరోజులలో అందవచ్చునని ముఖ్యమంత్రి అన్నారు.

పంజాబ్ ప్రదేశ్‌కాంగ్రెస్ సంఘాన్ని పునర్వ్యవస్థీకరించవలసివున్నదనీ, మంత్రివర్గ విస్తరణ గురించి ఇప్పుడు ఆలోచనలేదనీకూడా ఆయన అన్నారు.

సర్దార్ ప్రతాప్‌సింగ్‌కైరాన్ స్వగ్రామంలోని స్వగృహంపై 6 బ తేదీన పోలీసుదాడి వివరిస్తుల్లో జరిగిందో దర్యాప్తు చేయుచున్నట్లు పంజాబ్ ప్రభుత్వం ఉత్తరువుచేసింది.

అదనపు పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ కరంసింగ్ ఈ దర్యాప్తు జరుపుతారు.

హోంమంత్రి దర్బారాసింగ్ ఈ సంగతిని ఇవ్వాళ వెల్లడించారు. తనకూ, ముఖ్యమంత్రికికూడా తెలియకుండా దాడి జరిగిందనీ, పోలీసు ఉన్నతాధికారులుకూడా ముందుగా తెలియలేదనీ శ్రీ దర్బారాసింగ్ అన్నారు. ఆ దాడికి ఉత్తరువు చేసిన పోలీసు సూపరింటెండెంటును వెంటనే అక్కడినుంచి బదిలీ చేయటమైనదని ఆయన చెప్పారు.

ఆ దాడి జరిగిన రోజునే శాసనసభలో ముఖ్యమంత్రి ఒక ప్రశ్నకు జవాబుగా, ఆ దాడి జరిగినట్లూ, కాని అభ్యంతరనీయమైనదేమీ కనిపించనట్లూ తెలిపి వున్నారు.

లోక్‌సభ సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 8: లోక్‌సభ శీతాకాల సమావేశం నవంబరు 16 నుంచి జరుగుతుందని అధికారికంగా ప్రకటించబడింది. ఈ సమావేశం డిశంబరు 25 దాకా జరగవచ్చునని తెలియవస్తున్నది.

చైనా-భారత సరిహద్దు సమస్య:

కొత్తచర్యకు ప్రస్తుతం పరిస్థితి పక్వంకాలేదు'

కొలంబోరాజ్యాల కృషిపై కైరో సభలో శ్రీమతి బండారనాయకే వివరణ

కైరో, అక్టోబర్ 8:

భారత్-చైనాల సరిహద్దు వివాదంపై ఉభయదేశాలు సంప్రదింపులు ప్రారంభించటానికి వీలుగా కొలంబోరాజ్యాలు, కొత్తగా తిరిగి చర్యలు తీసుకోవటంద్వారా తమ కృషిని కొనసాగించటానికి పరిస్థితులు పరిపక్వం కాలేదని సింహళ ప్రధానమంత్రి శ్రీమతి సిరిమావో బండారనాయకే నేడిక్కడ నిబంధరాజ్యాధినేతల సమావేశంలో తెలియజేశారు.

ఏమైనప్పటికీ యీ సమస్యను శాంతియుతంగా పరిష్కరించటానికి కొలంబోరాజ్యాలు, యిక ముందుగూడా పరస్పరం ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుకుంటూనే ఉంటాయని ఆమె చెప్పారు.

ముఖ్యంగా అభ్యుదయదేశాల ఆర్థికసమస్యలను పరిష్కరించటానికి—కైరో మహాసభ ప్రధానంగా కృషిచేయవలసి ఉంది" అని శ్రీమతి బండారనాయకే చెప్పారు.

కెనెడీ, నెహ్రూలకు మహేంద్ర జోహార్లు

నేపాల్‌రాజు శ్రీ మహేంద్ర, నిన్న యిక్కడ నిబంధరాజ్యాల మహాసభలో సంగించినప్పుడు శాంతియోధుడుగా కీ. శే. అధ్యక్షుడు కెనెడీ, ప్రధానమంత్రి నెహ్రూలకు జోహార్లు అర్పించారు.

అమెరికా విధానం: సిహనౌక్ విమర్శ

కాంబోడియా ప్రధానమంత్రి నరోదమ్ సిహనౌక్ రాకుమారుడు, ఆసదేశంపట్ల అమెరికా విధానాన్ని తీవ్రంగా విమర్శిస్తూ ఇండో చైనా సమస్య, ప్రపంచ యుద్ధంగా పరిణమించగలదని హెచ్చరించారు.

యు. పి. మంత్రి వర్గంలో తగాదా

తిరిగి క్లిష్ట పరిస్థితి

లక్నో, అక్టోబరు 7: ఉత్తరప్రదేశ్‌లో సంయుక్తప్రభుత్వంలో తిరిగి ఒక క్లిష్టపరిస్థితి ఏర్పడినట్టు ఎన్నికలయుద్ధంద్వారా తెలుస్తున్నది.

వ్యవసాయ, ఆబకారీశాఖల మంత్రి శ్రీ చరణ్‌సింగ్ తమ శాఖలను మార్చవలసిందిగా ముఖ్యమంత్రిని అడిగారు. పశుసంవర్ధక వ్యవసాయ, సంచారుతిలు తమ అజ్మాయిషీ క్రింద పనిచేసినప్పుడుమాత్రమే ఉత్పత్తి తగ్గుదలను అరికట్టగలమని ఆయన భావిస్తున్నారు. ప్రస్తుత వ్యవసాయశాఖకు ఈ వ్యవస్థ లేదు.

యు. పి. సి. సి. ఎన్నికల ఆదనంతరం మంత్రుల శాఖలను మార్చుతామని ముఖ్యమంత్రి శ్రీచంద్రభాను గుప్తా కృపలానీ శ్రీ చరణ్ సింగ్‌కు తెలియచేసియున్నారు. అందుకని ఆయన ఎన్నికలు జరిగిన కొద్దివారాలకు ముఖ్యమంత్రికి ఈ విషయాన్ని గుర్తుకు తెచ్చారు. కాని ఇంతవరకు అదేమీ ఎటువంటి చర్యను తీసుకోలేదు. ప్రస్తుత శాఖలతో పనిచేయటం తమకు సాధ్యంకాదని వ్యవసాయమంత్రి తుది నోటీసు ఇచ్చారు. మంత్రులలో అధికులు తమ శాఖలను వదులుకోవటానికి ఇష్టం చూపటంలేదు. ఈ పరిస్థితి ముఖ్యమంత్రికి ఆందోళన కల్గిస్తున్నది.

శ్రీ కమలాపతి త్రిపాఠి రాజీనామాతో ముఖ్యమంత్రి ఆర్థికశాఖను స్వీకరించారు. మంత్రివర్గ విస్తరణ కొరకు కాంగ్రెసు అధిష్ఠానవర్గంయొక్క అనుమతిని కోరారు. (యూపిఐ)

టోక్యో, అక్టోబరు 8: జయంతి షిప్పింగ్ కంపెనీవారు జపానులో మిత్సుబిషి నౌకాశ్రయంలో నిర్మింపజేస్తున్న నౌకలలో చివరిదైన 'సముద్రగుప్త జయంతి' గూడా సముద్రప్రదేశానికి సిద్ధంగావుంది. వీరు నిర్మింపజేసిన నౌకలలో ఇది ఎనిమిదవది, ఇంకో వారంరోజుల్లో దీన్ని జయంతి కంపెనీకి అప్పగిస్తారు.

పట్టణాలలో నిరుద్యోగ పరిస్థితిపై సమగ్రసర్వే

డా॥ వి. కె. ఆర్. వి. రావు వివరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 8: దేశంలో నిరుద్యోగుల సంఖ్య ఎంత మిగిలివుంటుందో తేల్చడానికిగాను మూడవ ప్రణాళిక అంతంకాకముందే పట్టణాలలోవున్న నిరుద్యోగ పరిస్థితిగూర్చి సర్వే జరిపించడానికి ప్రణాళికాసంఘం తలపెట్టినట్లు ప్రణాళికాసంఘం సభ్యుడు డా॥ వి. కె. ఆర్. వి. రావు ప్రకటించారు.

ఈ సర్వే సమగ్రంగా జరుగవలసి వున్నదని, ఇది జరిగినతర్వాత ఉద్యోగ, నిరుద్యోగ వ్యవహారాలను గురించి సమగ్రమైన విధానాన్ని నిర్ణయించుకోవడం సాధ్యం అవుతుందనికూడా ఆయన చెప్పారు.

రాష్ట్రప్రభుత్వ ఉద్యోగ విభాగపు డైరెక్టర్లు, శిక్షణ విభాగం డైరెక్టర్లు సమావేశంలో మాట్లాడుతూ డా. రావు ఇంకా ఇట్లాఅన్నారు: "వాల్గన ప్రణాళికాలంలో 7 జక్షలమంది పనివారికి (క్రాఫ్ట్స్‌మెన్) శిక్షణ ఇవ్వాలన్న సంకల్పంవుంది. దీనిమూలంగా శిక్షణ కార్యక్రమం బాగా విస్తరణచెందుతుందని అర్థం. ఇప్పటికి 20 సంవత్సరాలుగా ఈ వ్యవహారంలో జరిగినంతవని వాల్గనప్రణాళిక ఒక్కదానిలోనే జరగవలసివుంటుంది.

ఔషధములు

రిజిస్టర్డు ఉల్బణం హిమాలయన్ మూలికా క్షీరపాయనంలో(ఖీర్)21-10-64 పౌర్ణమి నాడు పుచ్చుకుంటే ఉల్బణం, రొమ్ము పడిశం పూపిరాడకపోవుట, మొదలైనవి పూర్తిగా నయమగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి. Manager, Shri Mahatma Sidh Baba Sewa Ashram, P.O. Chitrakot, U.P.

పండిత
డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17



చలికాలం తేమకి అమృతాంజన్ లిమిటెడ్‌వారి ఇన్‌హేలర్ అవసరానికి అందుబాటుగా ఉంచండి.
అమృతాంజన్ లిమిటెడ్‌వారి ఇన్‌హేలర్ —శీఘ్రంగా గుణాన్ని కలిగించే నాసల్-సైనస్ డి-కన్‌జస్టెంట్
(అమృతాంజన్ లిమిటెడ్ మద్రాసు - బొంబాయి - కలకత్తా - ఢిల్లీ
AMRUTANJAN

యాచకవృత్తి నిషేధానికి ఆర్థిక సహాయం: ముఖ్యమంత్రి హామీ

జంటనగరాలలో బాలురకు శిక్షణ కేంద్రాలు: పథకం ప్రారంభోత్సవం

హైదరాబాద్, అక్టోబర్ 8: జంటనగరాల వీధులలో పిల్లలు ముష్టి అడుక్కోవడం, పోకిరీలుగా తిరగడం, నిరోధించే నిమిత్తం రూపొందించబడిన పథకానికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు ప్రారంభోత్సవం గావించారు.

"ఇది దేశంలో అపూర్వమయినది, ఒక ప్రత్యేకత కలది" అని జైళ్లశాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ పి. బి. పాటిల్ చెప్పారు. బిచ్చగాండ్ర పిల్లలను చేరదీసి వారికి వివిధ వృత్తులలో శిక్షణనిచ్చి స్వశక్తిపై ముమ్మందు ఆధారపడగలిగేట్లు చేయడం దీనిలక్ష్యం.

మొదట్లో రెండు కేంద్రాలు జంటనగరాలలో ఏర్పాటుచేయబడతాయి. ఈ పిల్లలను ప్రోగుజేసేందుకు రావడానికి సంఘసేవకులను నియమించారు. అప్పుడే 30 మంది బాలురు చేరారు.

ముఖ్యమంత్రి పథకానికి ప్రారంభంచేస్తూ ఈ పథకం చాలా "ముఖ్యమయినది, ప్రయోజనకరమైనది" అని అభివర్ణించారు. బాలురు నేరం చేయడానికి, వీధులలో బిచ్చమెత్తడానికి మూలకారణం ఆర్థికమైనదేనని ఈ వెనుకబడిన కర్మాగల పరిస్థితులు బాగుపేతకు తీసుకునే చర్యలవల్ల సమస్యలు చాలావరకు పరిష్కారమవుతాయని చెప్పారు. రాష్ట్రప్రభుత్వంకూడా ఈ యాచకవృత్తిని నిషేధించాల్సి వున్నదని, ఇందుకు వీలయిన ఆర్థిక సహాయాన్నంతా ప్రభుత్వం చేస్తుందని హామీనిచ్చారు. ఈ పథకంక్రిందకు వచ్చేవారంతా ప్రభుత్వంతో సహకరించి లాభం పొందాలని కోరారు. శతాబ్దాలుగా సాగుతూ వచ్చిన ఈ వృత్తిని ప్రజాస్వామిక సోషలిస్టు వ్యవస్థలో తుడిచిపెటి వేయాలని సూచించారు.

మైసూరుకు 3 వేల టన్నుల బియ్యం

ఆంధ్రప్రదేశ్ అంగీకారం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 8: మైసూరు రాష్ట్రానికి 3 వేల టన్నులు బియ్యం సరఫరా చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించింది.

మైసూరు ఆహారమంత్రి శ్రీ కృష్ణప్ప నిన్న ఇచ్చటికివచ్చారు. తమ రాష్ట్రానికి ఇంకా ఎక్కువ బియ్యంకావాలని ఆయన కోరుతున్నట్లు తెలుస్తున్నది.

డిశంబర్‌లో కేరళలో కామరాజ్ పర్యటన

న్యూఢిల్లీ, అక్టో 8: కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజు ఈ సంవత్సరం డిశంబరులో తిరిగి కేరళలో పర్యటించగలరని తెలుస్తున్నది.

[illegible] ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ సంగతి [illegible]టుందని ప్రశ్నించగా "చెప్పడం [illegible]" అని శ్రీ కామరాజ్ సమాధానం [illegible]

16 లంక గ్రామాలలో 2వేల పూరిళ్లు పతనం

తెనాలి, రేపల్లె తాలూకాలలో 10 వేల ఎకరాల పైర్లకు నష్టం

తెనాలి, అక్టోబరు 7: గత వారం కృష్ణానదికి వచ్చిన వరదలవల్ల తెనాలితాలూకాలో 7 లంక గ్రామాలు, రేపల్లెతాలూకాలో 9 లంక గ్రామాలు బాగా దెబ్బతిన్నాయి. తెనాలి లంక గ్రామాలలో 700, రేపల్లె లంక గ్రామాలలో 1300 పూరిళ్లు కూలిపోయినవి. పల్లెపాలెంలోవున్న ఇళ్ళన్నీ, దాదాపు 110 ఇళ్లూ కూలిపోయినవి.

పై 16 లంక గ్రామాలకు చెందిన, దాదాపు 10 వేల ఎకరాలలోని వనుపు, మిరప, జొన్న, మువ్వలు, కందిపంటలు, పైగా కు నార్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అరటి, విమ్మతోటలు కొద్దిగా దెబ్బతిన్నాయి.

రెవెన్యూ అధికారులు సకాలంలో చర్యలు తీసుకున్నందున ప్రాణనష్టం కాని, పశునష్టంకాని సంభవించలేదని తెలుస్తున్నది.

తెనాలి తాలూకా లంక గ్రామాల ప్రజలకు గాను, 5 రేపల్లె తాలూకా లంక గ్రామాలకు గాను 5 ఉచిత భోజన కేంద్రాలను ఏర్పాటు చేశారు. సుమారు 1500 మందికి కలరా టీకాలు వేశారు.

కాశ్మీర్ శాసనసభలో బక్షీ అరెస్టు ప్రసక్తి

తిరుగుబాటువర్గం విమర్శ

శ్రీనగర్, అక్టోబరు 7: జమ్ము కాశ్మీర్ శాసనసభ ప్రత్యేక సమావేశంలో, అధికారపక్షంలోని "తిరుగుబాటు వర్గానికి" చెందిన పలువురు సభ్యులు, బక్షీ గులాం మహమ్మద్. తదితరుల అరెస్టు విషయంలో సంజాయిషీ చెప్పవలసిందని వేడు ప్రభుత్వాన్ని కోరారు.

జనసంఘం సభ్యుడు శ్రీ ఋషి కుమార్ కౌల్‌కూడా ప్రభుత్వాన్ని ఇంకో విధంగా విమర్శిస్తూ శాసనసభతో చెప్పకుండా ఈ పనిచేయటం బాగుండలేదన్నారు. శాసనసభ ఆకురాలు కాలపు సమావేశాన్ని నిరవధికంగా వాయిదా వేయటాన్ని, ప్రత్యేక సమావేశానికి తగినంతగడువు ఇవ్వకపోవటాన్ని విమర్శించారు.

శాసనసభ ప్రత్యేక సమావేశం నేడు ప్రారంభమైంది. నాలుగురోజులపాటు జరుగుతుంది.

సభా కార్యక్రమం ప్రారంభం కాగానే శ్రీ రఘునాథ్ సింగ్ ప్రభుత్వ చర్యపట్ల అధిక్షేపణతెల్పారు. సభాపతి ఆయనను కూర్చోమన్నా కూర్చోలేదు. తరువాత సభాపతి పేర్లు పెట్టి హెచ్చరిక చేయగా, ఆయన సభలోంచి వెళ్లిపోయారు.

బక్షీ ప్రభృతుల అరెస్టునుగురించి, ఈ సమావేశంలో సభానాయకుడైన శ్రీ సాదిక్ ఒక ప్రకటన చేస్తారని ప్రభుత్వం తరఫున ఆంతరంగిక శాఖామంత్రి శ్రీ డి. పి. ధర్ తెలియజేశారు.

సింకియాంగ్ ప్రజలు: ఆఫ్ఘనిస్తాన్‌కు వలస

న్యూఢిల్లీ, అక్టోబరు 7: సింకియాంగ్ నుండి అనేకులు ఆఫ్ఘనిస్తాన్‌లోకి పారిపోతున్నట్లు ఇక్కడకు అందిన వార్తలు తెల్పుతున్నాయి.

ఇటీవల సింకియాంగ్‌లోఉన్న చైనాసైనికాధికారులు రష్యా—చైనా సరిహద్దున నివసిస్తున్న ప్రజలను తరిమివేయటానికి పూనుకున్నారు. ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాలలోఉన్న ఉద్బేకిం కార్యకలాపాలను కనిపెడుతూ ఉండాలని పెకింగ్ సింకియాంగ్‌లోని చైనా సైనిక కార్యాలయానికి ఆదేశించినట్లు తెలుస్తున్నది. సింకియాంగ్ అల్పసంఖ్యాకులను చైనా అణచివేయటం పట్ల రష్యాపైభరి కటినంగా మారినందున పెకింగ్ ఈ చర్య తీసుకున్నది.

సింకియాంగ్ ప్రజలు రష్యాలోకి పారిపోకుండా చైనా—రష్యా సరిహద్దున గట్టి కావలి ఉంచబడింది. అందువల్ల వారిప్పుడు ఆఫ్ఘనిస్తాన్‌లోకి పారిపోతున్నారు. ఇల్లిలోయలో (సింకియాంగ్) చైనీయులు పెద్ద సైన్యాన్ని కావలి ఉంచారు. చైనీయులు లడక్‌లోని అక్సాయ్ చిన్ రోడ్డుద్వారా ఈ ప్రాంతాలకు సైన్యాలను పంపుతున్నటు భావించబడుతున్నది. (ఎ. పి. ఏ.)

కలకత్తా, అక్టోబరు 8: పప్పు ధాన్యాల వ్యాపారంలోవున్న 21 మందిని దేశరక్షణ నిబంధనలక్రింద వేడు నిర్బంధంలోకి తీసుకొనబడినారు.

పూర్తిగా కేంద్ర సహాయంతో సహకార బియ్యంమిల్లులు

న్యూఢిల్లీ, అక్టోబరు 8: సహకార బియ్యం మిల్లుల ఏర్పాటుకు మాటికి సూరుపాళ్లు కేంద్రసహాయం అభింపజెయ్యాలన్న ఒక ప్రతిపాదన ఇప్పుడు కేంద్రప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది.

దేవు శ్కడ జరుగుతున్న జాతీయ సహకార అభివృద్ధిసంస్థ సమావేశంలో ఈ ప్రతిపాదనపై ఒక నిర్ణయానికి రావచ్చు.

సహకార బియ్యంమిల్లుల విస్తరణకు "అత్యవసర కార్యక్రమం" ప్రాధాన్యతపై పూనుకునేందుకు ఈ సంస్థ తన నిల్వధనం నుంచి నిధులు సమకూర్చాలని ఈ ప్రతిపాదన సూచిస్తోంది.

సంస్థ సహాయం బుంతాలరూపంలో రాష్ట్రప్రభుత్వాలకు అందుతుంది. ఆ ప్రభుత్వాలు ఈధనాన్ని సహకారబియ్యం మిల్లుల వాటాలలో పెట్టుబడి సేదతాయి.

వ్యవసాయోత్పత్తికి సహకార మార్కెటింగ్ సదుపాయాలు కల్పించే కార్యక్రమం ఇంతవరకూ సాధించిన అభివృద్ధిని పరిశీలించి, దానిని శీఘ్రంగా అమలుచేయడానికి అవసరమైన ఈ చర్యలను సంస్థ ఆలోచిస్తుంది.

కొత్తగా ఏర్పాటుకానున్న ఆహారధాన్యాల వ్యాపారసంస్థ, ధాన్యసేకరణకు సహకార సంఘాలను వినియోగించుకోవాలన్నది ఈ సంస్థముందు ఉన్న సూచనలలో ఒకటి.

మార్కెటింగ్ సంఘాలకు, వాడకం దారుల సహకార సంఘాలకు మధ్య ప్రత్యక్ష సంబంధాలు ఏర్పాటుకావాలన్నది మరొక సూచన.

అలాంటి సంబంధంవల్ల, రైతుదగ్గర నుంచి వాడకందారులకు నేరుగుచేరేలాగా ధరలు పెరిగే అవకాశం తగ్గటమేకాక, వాడకందారులకు ఇబ్బంది కలుగకుండా ట్రాతుకు మంచి ప్రతిఫలం ముట్టచెప్పే వీలు ఉంటుందని భావించబడుతోంది.

కేంద్రప్రభుత్వం రూపొందించిన ఒక పథకం క్రింద, ఇంతవరకూ 220 టోకు, 3636 ప్రాథమిక వాడకందారుల స్టోర్సులు ఏర్పాటయ్యాయి. మరో 118 టోకు స్టోర్సులు ఏర్పాటుచేసే విషయం కేంద్రప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఈ టోకు స్టోర్సులు నెల నెల సుమారు రు 4 కోట్లు నిలువగల వ్యాపారం చేస్తున్నట్లు అంచనా.

చేనేత పనివారల సర్వీస్ కేంద్రాలు
భారత చేనేత పరిశ్రమకు సేవచేస్తాయి



సృజనాత్మకమైన నమూనాలు

చేనేత పనివారల సర్వీస్ కేంద్రము
మద్రాస్
(కాంచీపురములో ఉపకేంద్రములతో)
20, ఆలివర్ రోడ్, మైలాపూర్, మద్రాస్-4

మనోహరమైన రంగుల సమ్మేళనముతో సృజనాత్మకమైన నమూనాల తయారీ ప్రతిభావంతులైన కళాకారులకు వెన్నతో పెట్టిన విద్య. అందాలనుచిందే ఈ వస్త్రాలు దేశ విదేశాలలోని వస్త్ర కళ విమర్శకులకు ఆహ్లాదాన్ని కలిగించి, వారిని ఆకర్షిస్తాయి.

అఖిల భారత చేనేత సంస్థ వారిచే నెలకొల్పబడిన చేనేత పనివారల సర్వీస్ కేంద్రాలలోని ఆధునికమైన సాంకేతిక పరిశోధనాలయాలలో ప్రతిభావంతులైన కళాకారులు వరంవరాగరమైన, మనోహరమైన నమూనాలను పరిశీలించి, సృజనాత్మకమైన కొత్త నమూనాలను తయారు చేయుటకుగాను విపులమైన పరిశోధనలు కొనసాగిస్తూన్నారు.

మీరు కోరినట్లైతే మీకు కూడా ఈ నమూనాల నందజేస్తారు.

ఈ విషయములో ఏ సహాయము కావలసినా చేనేత పనివారల సహకార సంఘాలు చేనేత పనివారల సర్వీస్ కేంద్రాలను సంప్రతించవచ్చును.

అఖిల భారత చేనేత సంస్థ

DA 64/152

గంటల పంచాంగం

శ్రీ క్రోధి నం॥ ఆశ్వయుజ శు॥ పంచమి 1964 సం॥ అక్టోబర్ 10 శనివారం శ॥ పంచమి రా. 3-55; అనూరాధ ప. 12-34; వర్జ్యం సా. 6-52 ల 8-39 కు.

శు॥ షష్ఠి అక్టోబర్ 11 ఆదివారం శ॥ షష్ఠి (పూర్తి); జ్యేష్ఠ ప. 3-31; వర్జ్యం రా. 12-34 ల 2-22 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
వరవర యుత్రేయము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి నం॥ ఆశ్వయుజ శు॥ పంచమి
శనివారం

చైనా - భారత్ వివాదం

చైనా - భారత్ తగాదాను శాంతియుతంగా పరిష్కారం చేద్దామని కొలంబో రాజ్యాలు చేసిన, చేస్తున్న కృషి సఫలం కాలేదని, సఫలం అయ్యే సావకాశం కూడా దగ్గరలో లేదని ఇప్పుడు స్పష్టపడి పోయింది. భారత ప్రధాని శ్రీ శాస్త్రితో కలిసి చేసిన సంయుక్త ప్రకటనలోను ఇతరత్రాన్ను శ్రీ నాసర్ ఏవిషయాన్ని దాచి, దాన్నే పరోక్షంగా చెప్పారో ఆవిషయాన్నే సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో కుండబద్దలు కొట్టినట్లు స్పష్టంగా చెప్పివేశారు.

ఆమె అన్నమాటలు ఇవి "చైనా భారత దేశాల సరిహద్దు తగాదా పరిష్కారం నిమిత్తం ఉభయరాజ్యాల మధ్య మంతనాలు జరిగేందుకు కొలంబో రాజ్యాలు కొత్త ప్రయత్నం చేయడానికి ఇంకా పరిస్థితులు పక్వం కాలేదు; అయినా ఈ సమస్య శాంతియుతంగా పరిష్కారం అయ్యేట్లు మాడ్డానికి కొలంబో రాజ్యాలు పరస్పర సంప్రతింపులుసాగిస్తూవుండాలి."

ఈ మాటలకు ఎటువంటి అర్థమైనా చెప్పవచ్చు. కొలంబో ప్రతిపాదనలను పూర్తిగా ఆమోదిస్తే చైనాతో మంతనాలకు భారత దేశం ఎప్పుడూ సిద్ధంగానే వున్నది గనుక, చైనా ఆ ప్రతిపాదనలను ఆమోదించే ఎత్తులో లేదని, శాంతియుతంగా ఈతగాదాను పరిష్కారం చేసుకోవడం చైనాకు ఇష్టం లేదని ఒకఅర్థం చెప్పవచ్చు; ఇంకో అర్థమేమిటో స్పష్టంగా తెలుస్తూనే వుంది. చైనాను ఒప్పించడంవిషయంలో, ఆ దేశాన్ని సామ మార్గానికి తిప్పడం విషయంలో కొలంబో రాజ్యాలు పూర్తిగా విఫలమైనాయి. ఈ విషయాన్ని శ్రీ నాసర్ చాలా స్పష్టంగా చెప్పారు. అయితే ఆయన ఈ వ్యవహారంలో కొత్త ప్రయత్నం అవసరమన్నారు. ఆప్రయత్నం చెయ్యడానికి ఇంకా సమయం ఆసన్నం కాలేదని శ్రీమతి బండారనాయకే అంటున్నారు మొత్తంమీద ఇంతవరకు జరిగిన ప్రయత్నం వృథా అయిందనే ఇద్దరూ ఒప్పుకుంటున్నారు.

ఈలోగా చైనా అనుసరిస్తున్న పద్ధతులుకూడా ఉపద్రవకరంగానే వున్నాయి. సిక్కిం సరిహద్దులలో సైన్యాలను చేర్చడం, సరిహద్దుల పొడుగునా సైన్య సమీకరణ సాగిస్తూవుండటం, లడక్‌లో పీటీలు పెట్టడం మొదలైన విషయాలన్నీ చైనా విపరీత ధోరణిని, యుద్ధోన్మాదాన్ని ద్యోతకం చేయడమే గాక, సరిహద్దు వివాదం శాంతియుతంగా పరిష్కారం చేసుకోవడం పెకింగ్‌కు ఎంతమాత్రం ఇష్టం లేదని స్పష్టపరుస్తున్నాయి. 1962 నరకు భారత సరిహద్దులలో వున్న కొన్ని భూభాగాలను బలవంతంగా ఆక్రమించుకొని ఆ ప్రాంతాలు తనవేనని వాదించడం కూడా చైనా విపరీత యుద్ధోన్మాదపైఖరికినిదర్శనంగా కన్పిస్తున్నది.

ఈ పరిస్థితి ఇట్లా వుండగా కొలంబో ప్రతిపాదనలను చైనా ఆమోదించడమన్నది, సరిహద్దు వివాదంపై మంతనాలు ప్రారంభం కావడమన్నది, తిరిగి ఇంకో ప్రయత్నం చేసినా అది సఫలం కావడమన్నది జరిగే పనికాదు. అందుకే శ్రీమతి బండారనాయకే ఈ విషయంపై కొలంబో రాజ్యాలు తమలో తాము ఆలోచన జరుపుకుంటూ వుండడం మంచిదని సూచించింది. అంతేగాని చైనాపై కొలంబో రాజ్యాలు, లేక అన్ని తటస్థ రాజ్యాలు ఒత్తిడి తేవాలనిగాని, తీసుకువస్తాయనిగాని అనలేదు. కారణం; చేసినా లాభంవుండదు గనుకనే.

విషయాన్ని స్పష్టంగా విడమరచి చెప్పక డొంక తిరుగుడు వ్యవహారంగా చెప్పడంలో ఆవిడ ఉద్దేశం ఏమిటో తెలియదు. చైనా భారత దేశాల మధ్య మంతనాలకు క్రొత్త ప్రయత్నం చెయ్యడానికి పరిస్థితులు పక్వం కాలేదని అనడంలో అర్థం ఏమిటి? భారత దేశంపై చైనా దండయాత్రచేసి ఇప్పటికి రెండు సంవత్సరాలు కావస్తున్నది. ఈ రెండు సంవత్సరాల నుంచీ పరిస్థితులుపక్వం కాకుండా అట్లా నిలబడివున్నాయనా? లేక చైనా ఇంకో దండయాత్రను ప్రారంభం చేస్తేనేగాని అవి పక్వానికి రావనా? ఏదీ తేల్చి చెప్పలేక ముసుగులో గుద్దులాటగా వ్యవహారాన్ని నాన్చడం రాజకీయ నేతృత్వం అనిపించుకోదు. పైగా శ్రీ నాసర్ కొత్త ప్రయత్నం అవసరమని అనగా కాదనడంలో చైనాకు దోసి లొగ్గుతున్న లక్షణం, అ దేశాన్ని ఇరుకున పెట్టరాదన్న ఆలోచన, ఈ సమస్య ఏమైతే ఏమి అన్న తూష్ణీం భావం గోచరంకావడం లేదా? ఇన్ని దుర్లక్షణాలు ఇందులో గోచరం కావడమే కాదు; ఇందువల్ల కొలంబో రాజ్యాలలోనే ఏకీభావం లేదని అర్థంచేసుకోవలసివస్తున్నది.

కాబట్టి ఇప్పుడు భారత దేశం ఈ వ్యవహారంలో తన వైఖరేమిటో స్పష్టంగా తెల్పుకోవాలి. సరిహద్దు వివాదంపై చైనాతో మంతనాలకు సావకాశం లేకపోతే ఇక చేయవలసిన పని ఏమిటో ఆలోచించి తెల్పుకోవాలి. తనకన్నా విరుద్ధమైన రాజకీయ సాంఘిక వ్యవస్థలు గల రాజ్యాలతో సహజీవనం కుదరదన్న వాదాన్ని చైనా వ్యాప్తికి తెచ్చింది. దీని అర్థం ఏమిటో కూడా భారత దేశం గ్రహించాలి. ఈ విషయాలు గ్రహించి ఆలోచించినట్లయితే ఇప్పుడు మనం అనుసరిస్తున్న అనేక విధానాలలో మార్పు అవసరమని, చైనా దురాక్రమణను, దండయాత్రను తట్టుకోడానికి చైనా అక్రమించుకున్న భారత భూభాగాలకు విముక్తిని కల్పించడంలో అండదండలు గల మిత్రులను సమకూర్చుకోవలసిన అగత్యం గోచరం అవుతోంది. అంతేగాక దేశ రక్షణకు సంబంధించిన పనులు ఇప్పటికన్నా ఇంకా ఎక్కువ మరుకుగా జరగవలసిన అవసరం కూడా వున్నట్లు స్పష్టపడుతుంది.

గుంటూరు, రాజమండ్రి, కర్నూలు పట్టణాలలో బియ్యానికి కటకట

గుంటూరు అక్టోబరు 7:— గుంటూరు పట్టణములో బియ్యం సమస్య గత 15 రోజులుగా అతి క్లిష్టంగా పరిణమించింది. పది రోజుల క్రిందట ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారి వద్దకు గుంటూరు పురపాలక సంఘ సభ్యులు రాయబారవర్గం వెళ్లి మనవి చేసుకున్న ఫలితంగా కొన్ని రోజులు చిల్లర బియ్యపు దుకాణాలలో మనిషికి 5 కిలోల బియ్యం ఇస్తున్నారు. కాని ఈ బియ్యం చాలా అధమరకం. మంచిరకం బియ్యం బహిరంగంగా దొరకటంలేదు. బ్లాక్‌మార్కెట్టులో రు. 70, రు. 75, రు. 80 లకు నాణ్యాన్ని పట్టి దొరుకుతున్నది. ప్రతి చిల్లర దుకాణం వద్ద ప్రజలు తండోప తండాలుగా ఉదయం నుండి సాయంత్రం వరకు 'క్యూ' లో నిలుచొని ఎట్లాగో అట్లా 5 కిలోల బియ్యం ఎంత నాసిరకమైనా సాధించుకో కలుగుతున్నారు.

ఈ విషయాన్ని చర్చించేటందుకు దండయ్యపంతులు హోలులో పౌర మహాసభ జరిగింది. వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులు వివిధ ట్రేడ్ యూనియన్ల ప్రతినిధులు పాల్గొన్న ఈ సభకు కాంగ్రెసు అభిమానులు కొందరు హాజరయినారు. కాని కాంగ్రెసు సంఘ ప్రతినిధులెవరు హాజరు కాలేదు. స్వతంత్రపార్టీ ప్రతినిధులు కూడ పాల్గొనలేదు. కమ్యూనిస్టు, జన సంఘం, సంయుక్త సోషలిస్టు పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

కవ్వీనరు శ్రీ కనుపర్తి నాగయ్యగారు తాము వ్యక్తిగతంగా శాసన సభ్యుని హోదాలో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులను కలుసుకొని ఇందు పాల్గొని ఆహార సమస్యనే చర్చించి ప్రజలకు ఇబ్బంది లేకుండా పరిష్కార మార్గం అన్వేషిద్దామని రాజకీయ పార్టీల తత్వంతో వ్యవహరించ నవసరంలేదని మనవి చేశామని వివరించారు. కమ్యూనిస్టు వాలంటీయర్లు బియ్యపు దుకాణాలవద్దవుండి ప్రజలకు సక్రమంగా సరుకు అందచేయటానికి కృషి చేస్తుంటే, అందుకు పర్తకులు భయపడి దుకాణాలే తీయటం లేదనే కారణంగా ముఖ్యమంత్రి రాజకీయవాదుల జోక్యం అవసరం లేదని తాము సమస్యను పరిష్కారం చేస్తామని ఇచ్చిన హామీపై వాలంటీర్లను ఉపసంహరించటం కూడ జరిగిందన్నారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ నడింపల్లి వెంకట లక్ష్మీనరసింహారావుగారు మిగులు జిల్లా అయిన గుంటూరు జిల్లాలో ఈ పరిస్థితి ఏర్పడిందంటే ఇతర ప్రాంతాలకు మన జిల్లానుంచి మంచి బియ్యం పంపించటం వల్లనే అన్నారు. కృష్ణాజిల్లా కలెక్టరు తమ జిల్లానుండి బియ్యం రవాణా నిషేధించినట్లు మన జిల్లా కలెక్టరు కూడ మన జిల్లానుండి మరో ప్రాంతానికి బియ్యపు రవాణా నిషేధించాలని సూచించారు. ఇప్పటికే బియ్యం దొరకక, దొరికే సరుకు విపరీతమైన ధర ఉంటున్న పరిస్థితులలో నవంబరు నెల మొదటివారంలో ఇక్కడ అఖిల భారత కాంగ్రెసు సమావేశం ఏర్పాటు చేయటంవల్ల అశేషజనం మన పట్టణానికి వస్తారని వారందరికి భోజనం దొరకటం సాధ్యం కాదని, ఇప్పటికే వికరీతంగావున్న ధరలు ఆకాశాన్ని అందుకుంటాయని, అందువల్ల ప్రజలు కాంగ్రెసు అధినేతలకు ఈ విషయం స్పష్టంగా తెలియచేయాలని కోరారు. ప్రభుత్వంవారు దాచియున్న బియ్యం సరుకు నంతా ప్రజలకు విడుదల చేయవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రజలు అనేక త్యాగాలకు సిద్ధమై సుదీర్ఘమైన ఆందోళన చేస్తేగాని ఈ సమస్య సక్రమంగా పరిష్కారం కాగలదనే ఆశ కనిపించటం లేదన్నారు.

శ్రీయుతులు జొన్నలగడ్డ రామలింగయ్య, జూపూడి యజ్ఞనారాయణ, లక్కరాజు సూర్యనారాయణశర్మ, కొమ్మారెడ్డి వెంకటరెడ్డి, డా. పి. సూర్యనారాయణ, చతుర్వేది మల్లిభార్జునరావు, సి. హెచ్. వందనం, హోటలు ప్రొప్రయిటర్ల యూనియన్ ప్రతినిధి శ్రీ వెంకట్రావు, కిరాణా వర్తక సంఘ ప్రతినిధి శ్రీ సత్యనారాయణ, ఎస్. వరహాలరావు, కాఫీ డీలర్స్ సంఘ ప్రతినిధి పసుమంతరావు గారలు సక్రమ పద్ధతులలో బియ్యం నిలవలు ఎక్కడున్నా అవన్నీ కూడ ప్రజలకు అందేటట్లు, ప్రజలు కూడ కేవలం తమ ప్రస్తుత అవసరాలకు కావలసిన బియ్యమే సేకరించుకోవాలని, ముందు బియ్యం దొరకదనే భయంతో ఎక్కువగా కొని స్టాక్ చేయవద్దని ఆ విధంగా సరుకు గిరాకీ అవుతుందని హెచ్చరించారు. బియ్యమే కాకుండా గోధుమలు, గోధుమ రవ్వ, గోధుమపిండి కూడ దొరకటంలేదని, అవి కూడ ప్రజలకు దొరికేటట్టు కృషి చేయాలని విజ్ఞప్తిచేశారు.

అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ట్రేడ్ యూనియన్ల ప్రతినిధులు, ప్రముఖ వ్యక్తులు కలిగిన ఆహార సంఘాన్ని ఏర్పాటు చేయటానికి విశ్వసిస్తూ తీర్మానించారు. మంత్రులతోను, ఇతర అధికారులను కలుసుకొని వారలకు పరిస్థితి వివరించి సమస్య పరిష్కారానికి కృషి చేసేందుకు ఒక రాయబార వర్గాన్ని కూడా నియమించటానికి తీర్మానించారు.

గుంటూరు జిల్లానుండి ఇతర ప్రాంతానికి బియ్యపురవాణా నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని జిల్లా కలెక్టరును కోరుతూ సరొక తీర్మానం చేశారు.

బియ్యం నిలవలు ఎక్కడెక్కడున్నాయో శోధించి బయట పెట్టేందుకు సకల విధములైన చర్యలు తీసుకోవాలని తీర్మానించారు.

రాజమండ్రి పౌరుల అభ్యర్థన

రాజమండ్రి, అక్టో. 7: రెవెన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ఆరవతేదీ ఉదయం పూరీ ఎక్స్‌ప్రెస్‌లో గోదావరి స్టేషను వద్ద దిగగానే జిల్లా కలెక్టరు, జిల్లా కాంగ్రెసు పట్టణకాంగ్రెసు అధ్యక్షులూ — శాసన సభ్యులూ స్వాగతమిచ్చారు. జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ సత్యనారాయణరావు కూడ ఉన్నారు.

రహదారీ బంగళాలో పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సలుమూరి పోతరాజు రాజమండ్రి నగరంలో అక్కుళ్ళ బియ్యం దొరకక ఇబ్బంది పడుతున్నారనీ— తగినంత స్టాకు విల్వలేదనీ— అధమం 10 వేల బస్తాల బియ్యం తక్షణం రాజమండ్రిలో విడుదల చేయించవలసిందనీ మంత్రికి విన్నవించారు. శ్రీ అంబరాములు లింకు చేయబడ్డ షాపులన్నిటిలోనూ ఒకే సారి బియ్యం విడుదలవుండాలనీ— సరుకు అన్ని దుకాణాలలో కన్పిస్తూవుంటే ప్రజలలో ఆందోళన కల్గదనీ తెల్పారు. గోధుమల కోటాఇచ్చి బస్తాకంటే ఎక్కువ అమ్మటానికి వీలు లేదనే కట్టుబాట్లు చేయడం మామూలుగా అందరికీ అవసరంలేని గోధుమకు గిరాకీ వచ్చిందనీ— ఇట్టి అనవసర కట్టుబాట్లు తొలగించాలనీ శ్రీ మంచిరాజు చంద్రశేఖరం విన్నవించారు. పంచదార సరఫరా కార్డులకు తగినంత లేదనీ— సెప్టెంబరులో సరఫరా బాగా తగ్గిందనీ శాసన సభ్యుడు శ్రీపోతు వీరభద్రరావు స్పష్టం చేశారు. బిస్కట్ల కంపెనీలవంటి వారికి మితి మిక్కిలి కోటా ఇచ్చారని శ్రీ పిలాలి అప్పారావు అన్నారు.

జిల్లా కలెక్టరు ఈ సూచనలన్నీ స్వయంగా వ్రాసుకున్నారు. అనంతరం మంత్రి గారూ రెవెన్యూ అధికార్లూ సీబ్బుటాక్సు అధికారులూ సంప్రదించుకున్నారు..

చిన్నచిన్న సామానులు తయారుచేసుకునే వడ్రంగు తమను అమ్మకం సన్ను చౌకీవారు పెడుతూవున్న ఇబ్బంది విన్నవించుకున్నారు. వెంటనే అమ్మకంచన్ను అధికార్లతో సంప్రదించి, అట్టి ఇబ్బంది ఇక ఉండదని మంత్రి హామీఇచ్చారు.

సీలింపేటలోని రబకులు తాము బట్టలు ఉతుక్కుంటూవున్న చోటేగుంట మిలిటరీవారికి పట్టా ఇవ్వాలనే ప్రతిపాదనకు అభ్యంతరం సమర్పించుకున్నారు. పట్టణ యువజన కాంగ్రెసు రజకులు 38 సం. లుగా అనుభవిస్తూవున్న చెరువు సైనికులకి పట్టా ఇవ్వడం ధర్మంగాదని విన్నవించారు. మంత్రి న్యాయం చేకూరుస్తా నన్నారు. రోడ్డులో అతి వర్షాలవల్ల ముంపూ—వంట నష్టమూ రోడ్డు ధ్వంసమూ చాలా జరిగిందని శాసన సభ్యులు శ్రీ మంతిన సూర్యనుబ్బరాజు— శ్రీ పళ్ల వెంకటరావు (శ్రీ పట్టాయి కృష్ణంరాజు మంత్రిగారి దృష్టికి తెచ్చారు. ఒక్క అంకపాలెం గ్రామలలోనే ఆరటి—చెరకూ—కంద—పసుపు వరి పంటల నష్టం రు. 2 లక్షలున్నట్టు, గాంధీ జయంతి పాద యాత్రలో తాము మొన్న చూచామని శ్రీ సుబ్బరాజు తెల్పారు.

మంత్రిగారు ఈ జిల్లాలో నష్టమున్నట్లు తమ కిదే తెలియటమనీ, కలెక్టరునుండి రిపోర్టు కోరి తగు సహాయం చేస్తామన్నారు.

భైరవానిపాలెం —కందికుప్ప, బేరి, పిండి మొదలగు సముద్రతీర పల్లెగ్రామాలలోని పల్లెకాపులకూ—అంకలలోని హరిజన దళిత జాతులకూ తక్షణం బియ్యం కంట్రోలు రేటులో సరఫరా చేయించమని, శ్రీ సుబ్బరాజు మంత్రిగారిని కోరారు.

స్థానిక బియ్యం వర్తక సంఘ కార్యదర్శి శ్రీ బోడిసెట్టి వల్లంరాజు మంత్రిగారి ప్రశ్నకు సమాధానమిస్తూ అక్కుళ్ళ ధాన్యం బస్తా 1 కి రు. 31 లు సర్కారు రేటు నిర్ణయిస్తే మార్కెటు రేటు రు. 35 లు వరకూ పెరిగి ఉన్నదన్నారు. కారణం వివరిస్తూ కేరళ ఎగుమతి కనుమతియే నన్నారు.

శ్రీ మంచిరాజు చంద్రశేఖరం (కో ఆపరేటివ్ స్టోర్సు డైరక్టరు) గోధుమ విషయంలో ధర టోకూ—చిల్లర వర్తకుంకు సరుకు సరఫరా కంట్రోలులో ఉంచుకుని, అమ్మకం సంబంధించినంతవరకూ, రోజుకు ఇంత కార్డుకు ఇంతా అనే పద్ధతుల పెట్టకుండాపు టే—గోధుమలకు గిరాకీ ఉండదనీ, బియ్యంపై రద్దు కూడ తగ్గుతుందనీ సూచించారు.

శ్రీ సలుమూరి పోతరాజు గోధుమలు వివిమయదారుకు అమ్మకంలో కట్టుబాట్లు అనవసర ఆందోళన సృష్టించిందన్నారు. పంచదార ఏ కొట్టుకు ఎన్ని కార్డులు కేటాయించారో అందుకు సరిపడ్డ సరుకు సరఫరా కూడా బాధ్యతగా అందుకు సంబంధించిన అధికార్లు చేయాలన్నారు.

వర్తకుల తరపున శ్రీ జొన్నలగడ్డ మృత్యుంజయరావు కేటాయించబడ్డ కార్డుల మొత్తానికి—కోటా ఇవ్వబడ్డదానికి పొంతన లేకపోవడంతో పంచదారకు చిక్కు వచ్చిందనీ, సెప్టెంబరులో కోటా తక్కువ చేయుట వల్ల ప్రజలకు సరుకులేదని చెప్పవలసి వచ్చిందనీ తెల్పారు.

మంత్రిగారు కొత్తగా వచ్చిన జిల్లా కలెక్టరు శ్రీ అనదుల్లా హుసేనిగారితో సంప్రదించి తగుమార్పులు అమలు పరచునట్లు చూస్తామన్నారు. (స్వ. వి.)

కర్నూలులో పరిస్థితి

కర్నూలు, అక్టోబరు 5: కర్నూలు పట్టణంలో ఆహారధాన్యాలకై ప్రజలు కటకటలాడుచున్నారు. గతవారంలో "భారత్ బంద్" జరిగినప్పటినుండి స్థానిక వ్యాపారస్థులు ఆహారధాన్యాలు అమ్మాలంటే భయపడుచున్నారు. కారణమేమంటే ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు అమ్మాలని, అలా అమ్మకపోతే లూటీ జరుగవచ్చుననే భయమున్నది. అదీగాక కొందరు వ్యక్తులు దౌర్జన్యంగా మాట్లాడుటవల్ల కొన్ని చిల్లర దుకాణాలు తెరువడంలేదు. అయితే పోలీసు సిబ్బంది అక్కడి కక్కడే అల్లర్లు జరుగకుండా చాల జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు.

జిల్లాకలెక్టరు, జిల్లాస్థాయి అధికారులు జిల్లాలో ఎక్కడా ఆహారకొరత లేకుండా చూడాలని చాల శ్రద్ధవహిస్తున్నారు. చాలమంది పేదలు పనులుమాని రోజు రెండు వారఝామునుండి "క్యూ" లో నిలబడి మనిషికి ముడుకిలోల బియ్యాన్ని సంపాదించుకోగలుగుచున్నారు. దీనివల్ల వారి ప్రతిరోజు కూలీలను పోగొట్టుకొంటున్నారు.

"కర్నూలుజిల్లాకు పశ్చిమగోదావరి, గుంటూరు, నెల్లూరు జిల్లాకలెక్టర్లు నాదు వేల క్వింటాల్లు ప్రకారం బియ్యం సరఫరా చేస్తాయని ఆ జిల్లాల కలెక్టర్లు తెలియజేసినట్లు కర్నూలుజిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఎ. ఖాదరు పత్రికా ప్రతినిధులు గోష్ఠిలో తెలియజేశారు.

కర్నూలు జిల్లాలో ఆహారధాన్యాల కొరత ఉన్నదని దాని నివారణకు ప్రభుత్వము తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నదని, గతవారం దాదాపు 650 సంచుల బియ్యం స్థానిక సహకార స్టోర్సులద్వారా కిలో గ్రాము 0.80 పైసలు ప్రకారం గోధుమలు 160 సంచులు, కిలో గ్రాము 0.42 పైసల ప్రకారం అమ్మినట్లు కలెక్టరు తెలియజేశారు. ప్రస్తుతం జిల్లాలో వడ్లు 6065 క్వింటాల్లు, బియ్యం 3548 క్వింటాల్లు ఉన్నట్లు కూడా జిల్లాకలెక్టరు పేర్కొన్నారు. ఇకపోతే నంద్యాల, కర్నూలు, ఆదోని పట్టణాలలో జొన్నలుకూడా స్టోర్సుల ద్వారా అమ్మినట్లు తెల్పుతూ స్థానిక వ్యాపారస్థులు దాదాపు 7 వేలనుండి పదివేల రూపాయల విలువచేసే జొన్నలు అమ్మేందుకు ముందుకు వచ్చినట్లు తెల్పారు. కోయిలకుంట్ల గ్రామంలో జొత్తిగా బియ్యం దొరకడంలేదని తనకిప్పుడే వార్త వచ్చిందని, మొత్తంమీద జిల్లాలో ఆహారధాన్యాల కొరత అసంతృప్తిగా ఉన్నదని కలెక్టరు పత్రికా ప్రతినిధుల ప్రశ్నలకు సమాధానం చెప్పుకున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో వరదల నివారణ చర్యలు

అధిక ప్రాధాన్యత నిచ్చి, కేంద్రం అమలుజరపాలని శ్రీ రంగా విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబరు 8: ఆంధ్రప్రదేశ్‌లో వరదల నివారణకు తీసుకోదగు వివిధ చర్యలకు అధిక ప్రాధాన్యత నివ్వాలని, ఆ చర్యల అమలును రాష్ట్ర ప్రభుత్వానికి వదలివెయ్యడానికి బదులు కేంద్ర ప్రభుత్వమే చొరవతీసుకొని స్వతంత్ర పార్టీ నాయకుడు ఆచార్య ఎన్. జి. రంగా నేడు కోరారు.

వరదల నివారణకు కేంద్రమంత్రి కె. ఎల్. రావు తయారుచేసిన పథకాలు, ప్రాజెక్టులను శ్రీ రంగా ప్రశంసించారు. ఈ విషయంలో కొత్తగా సంఘాలను నియమించడంవల్ల ఆలస్యము జరుగుతుందని ఆయన అన్నారు. వరదల వల్ల కల్గిన నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వము తక్కువగా అంచనా వేస్తున్నదని ఆరోపిస్తూ, మొత్తంమీద 1½ లక్షల టన్నుల వంట తగ్గుతుందని శ్రీ రంగా అన్నారు.

శ్రీ రంగా కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలలో వరదలకు గురైన ప్రాంతాలలో పర్యటించి వచ్చారు.

అణ్వాయుధాలను తయారుచేసే ప్రయత్నాలను విరమించుకునేట్లుగా చైనాకు నచ్చచెప్పే నిమిత్తము పెకింగ్‌కు ఒక ప్రతినిధి వర్గాన్ని పంపాలని కెయిరోలో జరుగుతున్న నిబంధ దేశాల మహాసభలో భారత్ ప్రతిపాదించినందుకు, స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. జి. రంగా తమ హర్షాన్ని వెలిబుచ్చారు.

ఆత్మహత్యా సదృశమైన సామ్రాజ్య తత్వాధికార దాహం కల చైనా, భయభ్రాంతులైన ప్రపంచ ప్రజల విజ్ఞప్తిని నింటుందనే నమ్మకం తమకు కలగడంలేదని ఆయనఅన్నారు.

రాజధానిలోని ఆహార ధాన్యాలపంపిణీ ఏర్పాట్లు కలెక్టరు సంతృప్తి

("ఆంధ్రపత్రిక" విలేకరి)

హైదరాబాదు, అక్టోబరు 8: జంట నగరాలలో ఆహారధాన్యాల పంపిణీ ఏర్పాట్లను పరిశీలించివచ్చిన హైదరాబాదుజిల్లా కలెక్టరు శ్రీ బి. ఎన్. రామన్ పరిస్థితి సామాన్యస్థాయిని చేరుకుంటున్నదనే విశ్వాసాన్ని ప్రకటించారు.

క్రిందటిసారి పదిరోజేయబడిన పౌరులకు గుర్తింపుకార్డులు యివ్వటానికి శనివారం (అక్టోబరు 10), ఆదివారం (అక్టోబరు 11) లెక్కింపు జరుగుతుందని, అప్పటికప్పుడు గుర్తింపుకార్డులను యివ్వటానికి ఈమధ్యనే నియమించబడిన అధికారులకు అధికారాలు యివ్వబడినాయని కలెక్టరు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు.

జంటనగరాల ప్రజల అవసరాలను తీర్చడానికి ప్రభుత్వవద్ద చాలనన్ని ఆహారధాన్యాల నిల్వలు ఉన్నాయని ఆయన తెల్పారు.

శ్రీనగరుకు ఎ. పి. జైన్ రాక

శ్రీనగరు, అక్టోబర్ 8: మాజీ కేంద్ర మంత్రి శ్రీ అజిత్‌ప్రసాద్ జైన్ నేడిక్కడకు వచ్చారు. వారం రోజులపాటు వుంటారు. ఇటీవల రాజకీయ పరిస్థితిని పరిశీలిస్తారు. ముఖ్యమంత్రి సాదిక్ తదితర నాయకులతో చర్చిస్తారు.

అణ్వస్త్ర ఉత్పత్తి కూడదని చైనాకు నచ్చచెప్పే యత్నం

కైరోసభలో ప్రధాని శాస్త్రి సూచనపై ఇంకా తర్జనభర్జనలు

కైరో, అక్టోబరు 8: అణ్వస్త్రం తయారుచేయవద్దని చైనాకు విజ్ఞప్తి చేసే నిమిత్తం, విబంధరాజ్యాలు ఆదేశానికి ఒక సంఘాన్ని పంపాలంటూ భారతప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఇక్కడ విబంధరాజ్యాధినేతల సమావేశంలో చేసిన సూచనకు ఇంకా అధిక సంఖ్యాకుల మద్దతు లభించలేదని భారతీయ వర్గాలవారు నేటి రాత్రి తెల్పారు.

అయితే శ్రీ శాస్త్రి నిన్న ఈ సూచన చేసినప్పుడు పెక్కుమంది పూర్వం వ్యక్తం చేశారనికూడా వీరు పేర్కొన్నారు.

చైనాను ప్రత్యేకంగా పేర్కొనటంపట్ల కొంత వ్యతిరేకత వ్యక్తమవుతున్నా, ఇందుకు సంబంధించిన సూత్రాన్నిమాత్రం ఎవరూ కాదనటంలేదనీ భారతీయ వర్గాలవారు తెలియజేశారు.

ఈ సూచన ఒక్క చైనాను మాత్రమే పేర్కొని, ఫ్రెంచి అణ్వాయుధాల సమస్యను, పశ్చిమజర్మనీ త్వరలో అణ్వాయుధాలు సమకూర్చుకునే అవకాశాన్ని చర్చనీయాంశాలను చేస్తోందనికూడా అంటున్నారు.

ఏది ఎలా ఉన్నా విదేశాంగమంత్రులు నేడో రేపో ఈ సూచనను చర్చించవచ్చునని అధికార వర్గాలవారు తెల్పుతున్నారు.

విదేశాంగమంత్రులు నిరాయుధీకరణ సమస్యను పరిశీలించే సమయంలో ఈ ప్రతిపాదన కూడా చర్చకు వస్తుందని వీరు చెబుతున్నారు.

ఇదివరలో జరిగిన బెల్‌గ్రేడ్ మహాసభ లాగే వాషింగ్టన్, మాస్కో నగరాలకు రెండు ప్రతినిధివర్గాలను పంపింది. శ్రీ శాస్త్రి ప్రతిపాదనను విదేశాంగమంత్రులు చర్చించేటప్పుడు ఈ విషయం దృష్టిలో ఉంచుకుంటారని ఆశించవచ్చు.

చైనాకు ఒక ప్రతినిధివర్గాన్ని పంపాలన్న శ్రీ శాస్త్రి సూచనను, యుగోస్లావియా అధ్యక్షుడు శ్రీ టిటో, ఇథియోపియా చక్రవర్తి శ్రీ హెయిలీ సెలాసీ పూర్తిగా బలపరుస్తున్నట్లు తెలుస్తోంది.

ఆకాశవాణి ఆర్టిస్టులు ప్రావిడెంటుఫండు సౌకర్యం ఏర్పాటు

న్యూఢిల్లీ, అక్టోబరు 8: ఆకాశవాణి "స్టాఫ్ ఆర్టిస్టులకు" ప్రావిడెంటుఫండు సౌకర్యం సమకూర్చబడింది. 1964 అక్టోబరు 1 నుంచి ఈ ఏర్పాటు అమలులోకి వచ్చినట్లు కేంద్ర సమాచారశాఖామంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ప్రకటించారు.

కేంద్ర కార్యక్రమ నలహాసంఘంలో మాట్లాడుతూ ఇకముందునుంచి స్టాఫ్ ఆర్టిస్టులకు 5 ఏళ్లచొప్పున కాంట్రాక్టు ఇవ్వబడుతుందని, బయటవారిని తీసుకొనడం కనిపిస్తాయికి తగ్గించబడుతుందని, ఇప్పుడు స్టాఫ్ ఆర్టిస్టుల అభివృద్ధికి తగు అవకాశాలు కల్పించ బడగలవనికూడా ఆమె చెప్పారు.

ఎన్నికల్లో నెగ్గితే శాంతికోసం కృషి

జాన్సన్ వాగ్దానం

వాషింగ్టన్, అక్టోబరు 8: నవంబరు ఎన్నికలలోగనుక తాము నెగ్గితే ఏమి చేసేది అధ్యక్షుడు శ్రీ జాన్‌సన్ నిన్న వివరించారు. తాము నెగ్గితే, ప్రపంచంలో శాశ్వత శాంతికోసం కమ్యూనిస్టు రాజ్యాలతో అన్వేషణను కొనసాగిస్తానని, అమెరికాలో అధిక పుష్కలత్వ సాధనకోసం కృషి చేస్తానని ఆయన అన్నారు.

ఏది ఇట్లావుండగా సెనెటర్ గోల్డ్‌వాటర్ ఆయన ఏమిచేసేది రిపబ్లికన్‌పార్టీ ఉపాధ్యక్ష అభ్యర్థి శ్రీ విలియం మిల్లర్ వివరించారు. క్యూబాతో వ్యాపారం చేస్తున్న అమెరికా యొక్క మిత్రరాజ్యాల నౌకలు అమెరికా రేవుల్లో ఆగేందుకు వీలు లేకుండ శ్రీ గోల్డ్‌వాటర్ నిషేధం విధించగలరని శ్రీ మిల్లర్ అన్నారు.

జాన్సన్‌సిటీ విశ్వవిద్యాలయంలో మాట్లాడుతూ శ్రీ మిల్లర్ సెనెటర్ గోల్డ్‌వాటర్ దేశాధ్యక్షుడైతే 'క్యూబా ప్రవాస ప్రభుత్వాన్ని' గుర్తించగలరనిగూడా విశదం చేశారు.

అ

50 వేల ఎకరాల వరి పైరు మునక

కైకలూరు తాలూకాలో వరదల వల్ల నష్టం

విజయవాడ, అక్టోబరు 8: కృష్ణా జిల్లా, కైకలూరు తాలూకాలో కొల్లేటి ప్రాంతంలో 50 వేల ఎకరాల వరిపైరు 2 అడుగులు మొదలుకొని 4 అడుగుల లోతు వరదనీళ్ళలో మునిగి వున్నదని, 50 వేల ఎకరాల వరిపైరు పూర్తిగా నాశనమై పోయే అవకాశము కన్పిస్తున్నదని కృష్ణాజిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. వి. కృష్ణారావు చెప్పారు.

శ్రీ కృష్ణారావు వరద ప్రాంతాలలో పర్యటించి గతరాత్రి ఇక్కడికి తిరిగివచ్చారు.

నిన్న ఉప్పేరు నీటిమట్టము 9–46 అడుగులకు పెరిగిందని, గత 50 సంవత్సరాలలో ఉప్పేరు యింతగా ఎన్నడూ పొంగలేదని, 1915 లో మాత్రము ఉప్పేరు నీటి మట్టము 9.7 అడుగుల స్థాయిని చేరుకున్నదని శ్రీ కృష్ణారావు చెప్పారు:

జిల్లా అధికారులకు అందిన వార్తలను బట్టి చూచిన వరదలవల్ల 85 గ్రామాలు దెబ్బ తిన్నదని, అందులో తీవ్రంగా నష్టపడిన 32 గ్రామాలకు సత్వర సహాయం అవసరమని, వారికి స్థానికులు, పొరుగు ప్రాంతాలవారు ఉదారంగా బియ్యం యిస్తున్నారని, జిల్లా అధికారులు పంచాయతీ అధికారుల సహకారంతో వరదబాధితులకు 'అన్నపు పొట్లాలు' పంచి పెట్టడం జరుగుతున్నదని శ్రీ కృష్ణారావు చెప్పారు.

బుడమేరు, తమ్మిలేరు, ఎర్రకాలువల నిగువన వర్షాలుకురిసిన ఫలితంగా కొల్లేటి నీటిమట్టము పెరిగి, పెద్ద ఎత్తున మాగాణి పొలాలు వరదల పాలైనదని ఆయన అన్నారు.

జంటనగరాల్లో విద్యుచ్ఛక్తి పంపిణీ

విద్యున్మండలి తిరస్కరణ

హైదరాబాద్, అక్టోబరు 8: హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలలో విద్యుచ్ఛక్తి పంపిణీని స్వాధీనము చేసుకొనే విషయమై రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చేసిన సూచనను అంగీకరించదలచక పోయినట్లు తెలుస్తోంది.

ప్రాంతీయసంఘం ప్రేరణతో కార్పొరేషన్ ప్రతిపాదించుకొన్న ప్రజోపకారసేవను తీసుకొని వడిపే ఆలోచనకు పూనుకొన్నది. కార్పొరేషన్ కేవలం పన్నులు, గ్రాంటులతో నిండజాలదని కార్పొరేషన్‌పై ఒత్తిడికలో ప్రాంతీయ సంఘం తెలియజేసింది. అందువలన ఈక్షణము ప్రతిపాదించే వ్యాపారములకు దిగడము అవసరమనికూడా ప్రాంతీయసంఘం అభిప్రాయపడింది. గ్యాసు లేదా విద్యుచ్ఛక్తి వంటివి, కూడాకూడని నిర్వహణలను సూచించారు.

ఆర్. టి. సి. ని తీసుకునే విషయమై జంటనగరాల్లో బస్సురవాణా నష్టముతో నడుస్తున్నదని కార్పొరేషన్‌కు తెలియజేయబడింది.

డా॥ చెన్నారెడ్డిపై ఎన్నిక దావా

ఉపసంహరణకు అనుమతి

హైదరాబాద్, అక్టోబరు 6: శాసనసభ్యుడు తప్పించుకొనుటకు పార్టీకు అవకాశమివ్వని లోపాలు కొన్ని ప్రజా ప్రాతినిధ్యము చట్టములో ఉన్నాయని ఏకసభ్య ట్రిబ్యునల్ శ్రీ ఎ. శ్రీనివాసాచారి చెప్పారు.

తాండూరు నియోజకవర్గమునుండి డా. చెన్నారెడ్డి (ఆర్థికమంత్రి) ఎన్నికపై వేయబడిన అభ్యర్థి శ్రీ పెట్టి చంద్రశేఖర్ వేసిన దావాలో ఉత్తర్వులిస్తూ, న్యాయమూర్తి పై విమర్శ చేశారు.

అయితే ట్రిబ్యునల్ దావాను ఉపసంహరించుకొనుటకు చంద్రశేఖర్‌కు అనుమతి ఇచ్చారు. అపీలు పిటిషన్ విచారణను నవంబరు 10కి వాయిదా వేశారు.

ఎన్నిక దావా ఇద్దరి వ్యక్తుల మధ్య దావా గాదని, నియోజకవర్గము అంతకు సంబంధించినదని సుప్రీంకోర్టువారు నిర్ణయించారని, అందువలన ఎన్నిక దావా పార్టీల ఇష్టాఇష్టములకు వదలకూడదని ఎన్నికల్లో అన్నిరకాల అవినీతి నిరోధాలను ట్రిబ్యునల్ జాగ్రత్తగా ఉండాలని ఉత్తర్వులో శ్రీ శ్రీనివాసాచారి పేర్కొన్నారు.

శరన్నవరాత్ర మహోత్సవాలు

హైదరాబాద్, అక్టోబరు 6: హైదరాబాదులోని శృంగేరిస్వాములవారి శంకరమఠములో ఇవాళ సాయంత్రము ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఎన్. అనంతరామన్ శరన్నవరాత్ర ఉత్సవాలు ప్రారంభించారు.

శృంగేరి జగద్గురువులు శ్రీ మదభినవ విద్యా తీర్థస్వాములవారు అక్టోబరు 5 వ తేదీ నుంచి తిరునెల్వేలిజిల్లా కల్లడకురిచిలో శరన్నవరాత్రి ఉత్సవాలు జరుపుతున్నారు. ఈ ఉత్సవాలలో శ్రీ శారదా చంద్రమౌళీశ్వరులకు ప్రత్యేక అభిషేకాలు, పండితోపాసన పండిత గోష్ఠులు, సంగీతాది సత్కాలక్షేపాలు ఏర్పాటు చేశారు.

శ్రీ శైలంలో శ్రీ భ్రమరాంబా మల్లికార్జునస్వామి క్షేత్రమున ఇవాళ శరన్నవరాత్ర ఉత్సవాలు ప్రారంభమైనవి. మహాపూర్ణవని, విజయదశమినాటి పండిత సదస్సుకు ఉత్సవానికి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి దేవాదాయ కమిషనరు శ్రీ వారాయణచెట్టి హాజరవుతారు.

శ్రీ బెల్లంకొండ స్వాములవారిచే బెల్లంకొండపై ప్రతిష్ఠించబడిన శ్రీ గాయత్రీ పంచాయతన ఆశ్రమంలో ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి మొదలు 15 వరకు శరన్నవరాత్ర ఉత్సవాలు జరుగుతాయని కార్యనిర్వాహక వర్గమువారు వ్రాస్తున్నారు.

ముఖ్యమంత్రి కార్యక్రమం

హైదరాబాద్, అక్టోబరు 8: ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అఖిల భారతీయ కాంగ్రెసునందు పనిచేశారని ఏర్పాట్లు సందర్భమున రేపు రాత్రి బయలుదేరి గుంటూరు వెడతారు. శ్రీ సంజీవరెడ్డి కూడా 10 వ తేదీన గుంటూరులోవుంటారు. ముఖ్యమంత్రి 11 వ తేదీన తిరిగివస్తారు.

యస్. జి. ఓ ల కోర్కెలు

12 న మంత్రివర్గ నిర్ణయం

హైదరాబాద్, అక్టోబరు 8: ఈ నెల 12వ తేదీన జరుగనున్న మంత్రివర్గ సమావేశములో [illegible] ఉద్యోగుల కోర్కెలపై నిర్ణయం [illegible]దని ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి ఇక్కడ చెప్పారు. ఎల్. టి సి. [illegible] యికూడా చర్చకురాగలవన్నారు.

విలంధరాజ్యాధినేతల ద్వితీయ మహాసభలో పాల్గొనేందుకు వెళ్ళిన ఇండోనీసియా అధ్యక్షుడు శ్రీ సుకర్నో, కైరో విమానాశ్రయంలో తమకు స్వాగతంచెప్పడానికి వచ్చిన ఇండోనీసియా మహిళలతో కరచాలనంచేస్తున్న దృశ్యం. సమైక్య అరబ్‌రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్‌నుకూడా చిత్రంలో చూడవచ్చు. —యు. పి. ఐ.]

బీరేన్ మిత్రాపై ఆరోపణలు

రాష్ట్రపతివద్దకు 19 మంది రాయబారం

న్యూఢిల్లీ, అక్టోబరు 5: ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బీరేన్ మిత్రాపై ఉన్న ఆరోపణలన్ గూర్చి విచారించడానికి ఒక కమిషన్‌ను నియమించబడిందిగా 19 మంది సభ్యులు కల ఒక ప్రతినిధి వర్గం నేడు రాష్ట్రపతిని కలుసుకొని ఒక విజ్ఞప్తి చేసుకున్నది.

ఈ ప్రతినిధి వర్గంలో 16 మంది ప్రతిపక్ష సభ్యులువారు. 'ఆచార్యకృపలానీ నాయకత్వంవహించారు. వీరురాష్ట్రపతితో ఈవ్యవహారాన్ని గూర్చి దాదాపు అరగంట సేపు మంతనాలు జరిపారు.

ఇది ఇట్లా ఉండగా ఒరిస్సా మంత్రుల మీద శ్రీ బిజూపట్నాయక్ మీదా చేయబడిన ఆరోపణలను ఖండిస్తూ, పార్లమెంటులోని ఒరిస్సా సభ్యులు (కాంగ్రెసు వారు(కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజును కలుసుకుని, ఆయనకు ఒక మహజరును సమర్పించారు.

ఈ ఆరోపణలను అధిష్ఠాన వర్గమే పరిశీలించాలని ప్రభుత్వపరిశీలనకు వదలరాదని వారు ఈ విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నట్లు తలుస్తున్నది

మహారాష్ట్ర గవర్నరుగా పక్వాసా పదవీ స్వీకారం

బొంబాయి, అక్టోబరు 8: శ్రీ మంగళ్‌దాస్ పక్వాసా ఇవాళ ఉదయం రాజభవన్‌లో మహారాష్ట్ర గవర్నరుగా పదవీస్వీకారం చేశారు. ప్రధాన న్యాయమూర్తి శ్రీ హెచ్. కె. బైనాని వారిచేత ప్రమాణము చేయించారు. శాసనపరిషత్ అధ్యక్షుడు శ్రీ వి. ఎస్. పగే, ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్, మంత్రులు ఉత్సవానికి హాజరయ్యారు.

మాచెర్ల ప్రజలకు సహాయ కార్యక్రమం

గుంటూరు జిల్లాకలెక్టరు వివరణ

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, అక్టోబరు 8: మాచెర్లలో మామూలు పరిస్థితి నెలకొంటున్నదని, అగ్రామ ప్రజలకు సహాయం చేయడానికి సాధ్యమైన చర్యలన్నీ తీసుకోబడినవని, యింకా తీసుకోబడుతున్నవని జిల్లాకలెక్టరు శ్రీ శ్రీనివాసాచారి చెప్పారు.

6 రోజులుగా మాచెర్లలోవుండి, వరద బాధితులకు సహాయ కార్యక్రమాన్ని కలెక్టరు నిర్వహించి వచ్చారు. పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆయన యిలా అన్నారు:

"వరద బాధితులకు ఉచితంగా పంచిపెట్టే నిమిత్తము రోజూ నాలుగు లారీలనిండా ఆహార పదార్థాలు, బియ్యం, జొన్నలు పంపుతున్నాము. అమ్మకానికి 10 లారీల బియ్యం పంపుతున్నాము.

చెత్తా చెదారమును, అసంఖ్యాకంగా వున్న శవాలను తొలగించడానికి 10 లారీలు రాత్రింబగళ్లు నడుస్తున్నాయి. కలరావ్యాధి వ్యాపించకుండా అరికట్టబడినది. 10 వేల సిగరెట్లు, 20 వేల బీడీలు, 2 వేల ధోవతులు, చెయ్యి చీరలు ఉచితంగా పంచిపెట్టడమైనది.

మాచెర్ల, దాచేపల్లి గ్రామాలలో వరద బాధితుల సహాయ సంఘాలు ఏర్పాటు చేయబడినవి.

డబ్బుగానీ, ధాన్యరూపంగానీ, మరే విధమైన సహాయమైనాసరే ఈ సంఘాలకు పంపవలసిందిగా ఉదారస్వభావులైన వారికి విజ్ఞప్తి చేయడమైనది.

పై రెండు గ్రామాలలో మంచినీటి సరఫరాను, విద్యుచ్ఛక్తి సరఫరాను పునరుద్ధరించడమైనది. ఆస్పత్రికి 100 మంది శానిటరీ వర్కర్లను వేయడమైనది. మూడు ఐసోలేషన్ షెడ్లను ఏర్పాటు చేయడమైనది.

తీవ్రమైనట్టివారికు గురైన 2500 కుటుంబాలకు, ఒక్కొక్కకుటుంబానికి రు 50 ల చొప్పున ఉచితంగా ఇవ్వడమైనది. నష్టపోయిన ఎస్. బి. ఒ. లకు ఒక నెలజీతము అమ్మన్నుగా ఇవ్వడమైనది. ఒక్కొక్కరికి కనీసము రు 200 లు యివ్వవలసిందిగా ఎస్. జి. ఓ. లు చేసిన విజ్ఞప్తి పరిశీలనలో వున్నది.

అందరికీ టీకాలువేయడం పూర్తయింది. సహాయచర్యలను అమలు జరిపేందుకు సంఘసేవకుల అవసరమెంతైనావుంది.

వరదలవల్ల రు 3 లక్షలమేరకు 'హైవేస్' దెబ్బతిన్నాయి. రైలుమార్గాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈమార్గంలో రైళ్లు నడిపేందుకు కనీసం ఒక నెల అయిన పడుతుంది.

రు. 75 లక్షల ఆస్తినష్టం సంభవించినట్లు అంచనా వేయబడినది. వరదనీళ్లు పూర్తిగా తీసేవరకు పైర్లకు ఎంతనష్టం సంభవించనదీ అంచనావేయడం సాధ్యంకాదు. 15 పెద్ద చెరువులకు, 50 మైనర్ ఇరిగేషన్‌చెరువులకు గండ్లుపడ్డాయి. కాల్వలింకలు యింకా బయటిప్రపంచంతో సంబంధం లేకుండా వున్నాయి.

మాచెర్లలో 5 లక్షల రూపాయల విలువ చేసే కరెన్సీ నోట్లు తడిసిపోయినవి. రు 5 లక్షలకు కొత్త కరెన్సీనోట్లుమాచెర్లకు పంపడమైనది.

పరిసాలాలు మునిగిపోయినవి. కోతకు సిద్ధమైన జొన్న పైరు వరదల్లో కొట్టుకపోయింది. ఎడతెరిపిలేని వర్షాలవల్ల మిరప పంట దెబ్బతిన్నది. మాచెర్లకు 50 టన్నుల ఎరువులు పంపడమైనది.

డాము, నిర్మాణపు పనులుచేస్తున్న వందలాదికార్మికులకు రోజు, 60–70 బస్తాల ఆహారధాన్యాలతో వంటచేసి భోజనం పెడుతున్నారు. ఆ కార్మికులు ఎడమగట్టుకు పోజాలరుకనుకవారికి ఏదో ఒక పని చూపిస్తున్నారు.

గుంటూరు తాలూకాలో 21, నరసరావుపేట తాలూకాలో 20, బాపట్ల తాలూకాలో 70, తెనాలి తాలూకాలో 50, రేపల్లె తాలూకాలో 40 గ్రామాలు వరదలవల్ల దెబ్బతిన్నాయి.

భారతసైన్యం సాహసచర్యల ప్రశంస

హైదరాబాద్, అక్టో 7: నాగార్జునసాగర్‌వద్ద కృష్ణమీద వరదెత్తి అకస్మాత్తుగా కూలిపోయిన పలితముగా చిక్కుకొనిపోయిన వారిని రక్షించుటలోను, తదితర సహాయ చర్యలతో భారత సైన్యముచేసిన సేవ వివరాలు తెలియవస్తున్నాయి.

నాగార్జునసాగర్ ప్రాజక్టు ఉన్నత ఇంజనీర్లు కృష్ణానదికి కుడివైపు చిక్కుకపడిపోయారు.

ప్రాజక్టు అధికారులకోరిక మనుసరించి సైన్యము వెంటనే చర్యకు ఉపక్రమించింది. సబ్ ఏరియా కమాండర్ బ్రిగేడియర్ వంగూడ్ ఎడమవైపు తక్షణం సహాయ చర్యలను ప్రారంభించి కుడివైపుతో సంబంధమును ఏర్పాటు చేసే నిమిత్తము కర్నల్‌హాస్పిన్‌ను పురమాయించారు. కర్నల్ కవకరాజుతో సంప్రదించి అయన తె. కర్నల్ హెచ్.ఎస్ గ్రేవల్ సాయకత్వమున, ఇంజినీరు ఆఫీసరు మేజరు పాను మంతరావును ఇచ్చి 200 మంది సైనికులను పంపారు. వీరు అక్టోబరు 1 వ తేదీ ఉదయానికి ఎడమకట్టకు చేరారు. మధ్యస్థానికిల్లా కుడివైపుతో వైర్లెస్ సంబంధము ఏర్పాటు చేశారు. ప్రమాదమునకు వెనుకాడకుండా ఈ యువక ఉద్యోగులు నదిదాటి కుడివైపుకు చేరారు. అప్పుడు కుడివైపున వున్నవారికి ధైర్యము చిక్కింది. ఎంతో కష్టము మీద సైనికాధికారులు కుడివైపున వున్న సిబ్బందికి, కూలీలకు వస్త్రాలు, మందులు, డబ్బును అందజేయగలిగారు.

సైనికులు 300 మందిని ఒక వైపు నుంచి మరొక వైపునకు చేర్చారు. నీటి సరఫరాకు అవసరమైన పంపుసెట్టులు కూడా సైన్యముదగ్గర సిద్ధంగా వున్నాయి. ఇందుకు కీర్తి సైనికఉద్యోగులు, సైనికులదని చెప్పవలసి వుంటుంది.

అడ్వాన్సు

గురజాల తాలూకాకు ఇటీవల వరదలవలన సంభవించిన అపారనష్టమును గమనించి ప్రభుత్వము గురజాల తాలూకాలోని నాన్ గెజిటెడ్ సిబ్బందికి, స్థానికసంస్థల సిబ్బందికి ఒకనెల ప్రాతిపదికజీతము అడ్వాన్సుగా మంజూరుచేశారు. ఎడ్డిలేని ఈ అడ్వాన్సును ఆరు నెలసరి హాయిదాలమీద వసూలుచేస్తారని ప్రభుత్వ ప్రకటనద్వారా తెలుస్తున్నది.

నరదదెబ్బకు గురియైన ఉద్యోగులకు తక్షణము ధనసహాయం చేయడానికి డివిజనల్ కంట్రోలర్లకు ఆంధ్రప్రదేశ్ రోడ్డురవాణా కార్పొరేషన్ అనుమతి ఇచ్చింది. ఈ సహాయం గ్రాంటు, అడ్వాన్సుల రూపములో వుంది.

కామన్‌వెల్తు విద్యా మహాసభ

సమిష్టి పాఠ్యక్రమం కోసం కృషి

హైదరాబాద్, అక్టోబర్ 6: ఆఫ్రికన్ దేశాలలో ప్రధానమైన భాష ఇంగ్లీషేనని, విశ్వవిద్యాలయాల్లో ఎక్కువగా ఇంగ్లీషువాళ్లే ప్రొఫెసర్లుగా వుంటున్నట్లు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ డి. ఎస్. రెడ్డి చెప్పారు.

ఒట్టావాలో కామన్‌వెల్తు విద్యా మహాసభలో పాల్గొని డా. రెడ్డి ఇటీవలనే తిరిగి వచ్చారు.

కామన్‌వెల్తు దేశాలలో సమష్టి పాఠ్యక్రమమును రూపొందించడానికి కృషి జరుగుతున్నట్లు డా. రెడ్డిచెప్పారు. ఎక్స్‌ఛేంజి కార్యక్రమం, అధ్యాపక సిబ్బంది సమ్మేళనగోష్ఠి మహాసభలో చర్చ జరిగిందనీ. ఉస్మానియా జాగ్రఫీ విభాగమునకు చెందిన ప్రొఫెసరు ప్రకాశరావు అడ్వాన్సుమీద చికాగో విశ్వవిద్యాలయానికి వెళ్ళనున్నారని ఆయన తెలియజేశారు.

కొలంబో రాజ్యాలేమరొక ప్రయత్నం చేయాలి

సరిహద్దు వివాదంపై చైనా వైఖరి: శాస్త్రి అభిప్రాయం

కైరో, అక్టోబరు 7: భవిష్యత్తులో చైనా-భారత సంప్రతింపుల నిమిత్తం చైనానుంచే ఖచ్చితమయిన, తృప్తికరమైన ఆమోదం రావలసివుంటుందని ప్రధాని శ్రీ శాస్త్రి నేడు సూచించారు.

"అల్‌అహ్రాం", "అల్ అక్బర్" పత్రికల కిచ్చిన గోష్ఠిలో శ్రీ శాస్త్రి చైనాతో శాంతివే భారత్ కాంక్షిస్తోందని కాని చైనా స్పష్టంగా ఏమీ చెప్పడంలేదని అన్నారు. "ఇక మిగిలిందల్లా ఒక్కటే. మేము అక్షించేశాంతిని కాపాడటంటే కొలంబోరాజ్యాలు మళ్లీ ఒకప్రయత్నం చేయాలి" అని వివరించారు.

భారత పాకిస్తాన్ సంబంధాలు ప్రస్తావించి ఈ రెండుదేశాలు శాంతిస్నేహాలతో జీవించవలసివున్నదని చెప్పారు.

'అల్‌గుమారియా' కిచ్చిన గోష్ఠిలో విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ బేషరతుచర్చలను చైనా కోరుతున్నదంటే అర్థం తాను సాగించినదురాక్రమణవల్ల పిడ్డించిన ప్రయోజనాలను అనుభవిస్తూవుండాలని ఉద్దేశించడమేనని చెప్పారు. అదిసాధ్యంకాదని, కొలంబో ప్రతిపాదనల ప్రకారం సంప్రతింపులు సాగాలంటే ముందు దురాక్రమణ గావించిన ప్రాంతాలనుంచి భారీసేనలు తొలగించాలని వివరించారు.

ఇళ్లకూలి 21 మంది మృతి

బిజాపూర్ జిల్లాలో జడివాన ఫలితం

బెంగుళూరు, అక్టోబర్ 7: బిజాపూర్ జిల్లాలో విడవకుండా వర్షం కురిసిన ఫలితంగా ఇళ్లుకూలి 21 మంది చనిపోయినట్లు చాలామంది గాయపడినట్లు అధికారరీత్యా యిక్కడికందిన వార్తలబట్టి తెలుస్తున్నది.

కలరాపల్లె 7 మంది మృతి

సెప్టెంబర్ 26 వ తేదీతో ముగిసిన వారంలో హొస్పేట, హాడగలి, గుల్బర్గా తాలూకాలలోను, హొస్పేట పట్టణంలోను మొత్తం 34 మందికి కలరా సోకగా 7 మంది చనిపోయారు.

ఫ్లయింగ్ ఆఫీసర్ కేశక్ మృతి

అంబాలా, అక్టో 8: ఫ్లయింగ్ ఆఫీసర్ కె. కె. కేశక్ అంబాలా సమీపంలో విమాన ప్రమాదంలో నిన్న మరణించారు. ఈవిషయం వారిసన్నిహితబంధువులకు తెలియజేయబడింది.

పోటీ కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోము

కేరళ ఎన్నికల గురించి డాంగే ప్రకటన

కన్నూరు, అక్టోబర్ 8: కేరళలో జరుగనున్న ఎన్నికల సందర్భంలో తమపార్టీ పోటీ కాంగ్రెస్ వారితోగాని, ముస్లింలీగువంటి మతతత్వ పక్షాలతోగాని పొత్తు పెట్టుకోదని భారత కమ్యూనిస్టుపార్టీ చైర్మన్ ఎస్. ఎ. డాంగే అన్నారు.

రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ, సంయుక్త సోషలిస్టుపార్టీ ప్రభృతి ప్రగతి కాముక వర్గాలతోనూ, బృందాలతోనూ మాత్రమే చేతులు కలుపుతామని శ్రీ డాంగేరాత్రి ఇక్కడొక బహిరంగసభలో ప్రకటించారు.

కాంగ్రెస్‌లో ఎన్ని ముఠాలున్నా వారందరి విధానాలు ఒక్కటేనని, కాంగ్రెస్‌పెద్దల సోషలిజం గురించి ప్రచారంచేస్తూ, నిజానికి దేశంలో పెట్టుబడిదారీ విధానాన్ని నెలకొల్పుతున్నారని కనుక నివిధంగానైనా కాంగ్రెస్‌ను ఓడించాలనీ శ్రీ డాంగే అన్నారు.

కమ్యూనిస్టుల్లో చీలికలు: డాంగే అభిప్రాయం

ఎర్నాకులం. అక్టోబర్ 7: ఇప్పుడు భారత కమ్యూనిస్టుపార్టీలో ఏర్పడిన మితవాద, అతివాద సంబంధమైన చీలికలు అన్నా నిలిచివుండేవేనని, ఈ రెండువర్గాలు కలిసే సావకాశంలేదని భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ డాంగే నేడు ఇచ్చట విశదం చేశారు.

పోప్‌పాల్ భారతయాత్రకు పోర్చుగల్ అడ్డుపుల్లలు

న్యూయార్కు, అక్టోబర్ 8: పోప్‌పాల్ భారతయాత్రకు పోర్చుగల్ అడ్డుపుల్లలు వేస్తున్నట్లు, సాధ్యమైతే ఆయనయాత్ర జరక్కుండా చూడాలని యత్నిస్తున్నట్లు "న్యూస్‌వీక్" పత్రిక వ్రాస్తున్నది. పోర్చుగల్‌లోని మతాధ్యక్షులను కట్టుకొని పోప్ భారతయాత్రను లిస్బన్ ప్రతిఘటిస్తున్నట్లు కూడా ఈ పత్రిక తెలుపుతున్నది.

కంబోడియా చైనా నేస్తం

సిహనౌక్ వివరణ

హాంకాంగ్, అక్టో 8: ఏది ఏమైనా కంబోడియా చైనాతో సర్వకాల సర్వావస్థలలోను స్నేహం నెరపుతూ, ఆదేశాన్ని అంటిపెట్టుకువుంటుందని కంబోడియా అధినేత శ్రీ సిహనౌక్ నిన్న ఇచ్చట విశదంచేశారు.

చైనాకు, కంబోడియా అమెరికా సామ్రాజ్యవాదం శత్రువు అన్నారు. సామ్రాజ్యవాదుల దురాక్రమణలకు, జోక్యానికు తాము లొంగేదిలేదన్నారు.

ఎర్నాకులంలో బియ్యానికి కటకట

మూడు ఉమ్మడిగా పురపాలక సిబ్బంది సెలవు దరఖాస్తులు

ఎర్నాకులం, అక్టోబరు 8: పురపాలక సంఘకార్యాలయంలో పనిచేస్తున్న మొత్తం 70 మంది రుమాస్తాలు, బియ్యం కొనుక్కోవాలనిచెప్పి, రుసేత పెంపుపెట్టారని పురపాలకసంఘాధ్యక్షుడు శ్రీ పి. ఎ. కురువిళ్ళ తెల్పారు.

పట్టణంలో వాడకందారుల సహకార సంఘాలద్వారాను, అనుమతించబడిన వర్తకుల ద్వారాను, కార్డులమీద బియ్యం సరఫరా చేస్తున్నారు. ప్రజలు గంటలతరబడి "క్యూ"లలో నిల్చుని బియ్యం కొనుక్కోవలసి వస్తోంది.

బెంగుళూరుకు ఆంధ్ర బియ్యం

బెంగుళూరు, అక్టోబరు 8: బెంగుళూరు పట్టణప్రజల ఉపయోగార్థం, 3500 టన్నుల బియ్యం వెంటనే మైసూరు ప్రభుత్వానికి సమకూర్చేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అంగీకరించినట్లు నిన్నరాత్రి ఇక్కడ అధికారరీత్యా తెలిపింది.

మద్రాసునుండి 1000 టన్నుల బియ్యం కోయంబత్తూరునుండి మరో వెయ్యిటన్నుల బియ్యం ఒకటి రెండు రోజులలో యిక్కడకు రవాణాచేయడం జరుగుతుందని తెలుస్తున్నది,

రాష్ట్రంలో అహార పరిస్థితి ఏమంత ఆందోళనకరంగా లేదని, యీ విషయంలో ప్రస్తుతపు ఒత్తిడులను అధిగమించడానికి సహాయం చేసామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి హామీయిచ్చారని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప పత్రికా విలేకరులకు తెల్పారు.

పాకిస్తాన్ తొలగింపబడ్డట్టు వ్రాసారు.

యిర్డ్ కూటమిలో చేరిన పాకిస్తాన్ ఇరాక్‌ల పాల్గొనటం లేదు. సెటింగ్ ప్రతిపాదించిన బాండుంగ్ సభమాదిరి ఆఫ్రో ఏషియా రాజ్యాలకున్న న్యాయ సమ్మతమైన సభను పాకిస్తాన్ సమర్థిస్తున్నది.

భారత తటస్థ విధానం: పాకిస్తాన్ సందేహాలు

కరాచీ, అక్టోబరు 7: విలంధ దేశాల సభలో భారత భూమికను తెగనాడుతూ పాకిస్తాన్ పెద్ద పెట్టున ప్రచారం మొదలుపెట్టింది. భారత తటస్థ విధానం గురించి నిన్న పాకిస్తాన్ సందేహాలు వెలిబుచ్చింది.

భారత్ 'రాజకీయంగా, సైనికంగా ఏదో ఒక అగ్రరాజ్యంలో చేరినందున' భారత్‌కు విలంధదేశాల సంఘాలలో 'న్యాయసమ్మతమైన' స్థానమేదీ లేదని అధికార రీత్యా ప్రకటించబడింది.

పాకిస్తాన్ 'లాంఛనంగా ఒకకూటమిలో చేరినప్పటికీ' తటస్థ విధానపు లక్ష్యాలకు — ప్రపంచ శాంతిని సంరక్షించటం, వలసరాజ్యాన్ని అన్ని రూపాలలో రూపుమాపటం — తోడ్పడే విదేశాంగ విధానాన్ని 'విశ్వసించి' అనుసరిస్తున్నదట.

'అధికారవర్గాల' వారి మాటలను ఉదహరిస్తూ పాకిస్తాన్ తటస్థ విధానపు లక్ష్యాలు, సూత్రాలతో జాతీయంగా సంబంధంలేదని, ఆసియా, ఆఫ్రికా రాజ్యాలకు వాయకురాలిగా వ్యవహరించడమే భారత విదేశాంగ విధానంయొక్క లక్ష్యమని వ్రాసింది.

కైరో విలంధదేశాల అధినాయక సమావేశం సమీపిలో సభ్యత్వం పొందటానికి, ఆగ్నేయాసియాలో శాంతి స్థాపన, ఒకయుద్ధకరణ సమస్యల పరిష్కారానికి జరిగేప్రయత్నాలకు పెకింగ్ ప్రభుత్వాన్ని పిలవాలని పాకిస్తాన్ కోరుతున్నది.

విలంధదేశాల సభను విమర్శించే సందర్భంలో పాక్ వార్తాపత్రికలు కొన్ని భారత్‌పట్ల తీవ్రంగా రెచ్చిపోయాయనీ పి. టి. ఐ. విశేఖరి శ్రీ సి. ఎం. హానిక్ తలా వ్రాస్తున్నారు.

లాహోరు 'పాకిస్తాన్ టైమ్స్' కైరో అధినాయక సభలో 'కేవలం సాంకేతిక కారణాలకు లాంఛనంగా రష్యాకూటమిలో చేరిన' అనేక దేశాలు ప్రమాదంలో పడి మరలా స్వంత్ర రాజ్యాల తీర్మానాలపై తమ సూత్రాన్ని మార్చివేసుకోవటానికి ముఖ్యంగా ఆఫ్రో ఏషియా రాజ్యాలకున్న న్యాయ సమ్మతమైన

ఖాళీ

ఆహార సమస్యకు కారణాలు

శ్రీ కమలనయన బజాజ్ వివరణ

హైదరాబాద్, అక్టోబర్ 7: ఆహార ముఖకు బోనస్ పద్ధతిని రద్దు చేయాలని ప్రముఖ బ్యాంకరు, పారిశ్రామికవేత్త శ్రీ కమలనయన బజాజ్ కోరారు. ఆహార ధాన్యాల్లో ప్రభుత్వ వ్యాపార విభేదంపట్ల ఆయన సంశయం వెల్లడించారు.

పత్రికా ప్రతినిధులగోష్ఠిలో దేశములో ఆహారసమస్యకు కొరత కారణముగాదని, ప్రభుత్వము వారి ఆదాయనికము అవసరమైన ఆహార విధానాలవల్ల ఈ సమస్య కృత్రిమంగా ఏర్పడిందని శ్రీ బజాజ్ చెప్పారు.

"దేశములో ఆహారధాన్యాల వుత్పత్తి 80 మిలియన్ టన్నులవరకువుంది. నాలుగైదు మిలియన్ టన్నులు మాత్రమే కొరతగా వుంటున్నది. దిగుమతి చేసుకుంటున్నాము. ఆశ్చర్యమేమంటే దిగుమతి అయిన ధాన్యాల వంపిణీ విషయంలోగూడా అమెరికామంపివచ్చిన గోధుమలు పంజాబ్‌కు, పంజాబ్‌లో పండినగోధుమలను ఇతరరాష్ట్రాలకు పంపుతున్నారు. అవసరమున్న రాష్ట్రాలకే సరఫరాచేయాలి" అని శ్రీ బజాజ్ అన్నారు.

భూమిపై గరిష్ట పరిమితి నిర్ణయం, స్వర్ణనియంత్రణ, ఆహారమండలాల ఏర్పాటు, క్రమబద్ధంగా దొంగ వ్యాపారములు ప్రస్తుత ఆహారసమస్యకు కారణమని శ్రీ బజాజ్ చెప్పారు.

వర్తకులపై చర్య

లక్నో, అక్టోబరు 7: రాష్ట్రంలో 234 మంది ధాన్య వర్తకులపై ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ప్రాసిక్యూషన్ చర్యలు ప్రారంభించింది.

అక్రమంగా చేసిన గోధుమ విత్తనాలు పట్టుకుచేందుకు రాష్ట్రం వ్యాప్తంగా దాడులు జరిగిన దరిమిలా ఈ వర్తకులను దేశరక్షణ నిధానధనలక్షింద అరెస్టు చేయటం సంభవించింది. విచారణ పూర్తి అయ్యేవరకూ వీరి లైసెన్సులు తాత్కాలికంగా రద్దు చేయటం జరిగింది.

రంగనాథస్వామి దేవాలయం సంఘ అధ్యక్షుడు

వెల్లూరు, అక్టోబరు 8: వెల్లూరులోని తత్వగిరి రంగనాథస్వామి దేవాలయం ధర్మకర్తలమండలి శ్రీ ఆనెం రంగారెడ్డిగారిని అధ్యక్షులుగా ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు.

జీవిత భీమా పట్టాదారులకు

అవసరమైన వయోనిర్ధారణను అందచేశారా?

చిరునామాలో మార్పులను తెలియచేశారా?

ప్రయోజనం పొందేవారిని నియోగించారా?

అత్యావసరమైన యీ వివరాలు లేకపోవడంవల్లనే జీవిత భీమా క్లెయిములు అనేకం వెంటనే పరిష్కరించుటకు సాధ్యపడడం లేదు